జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :04 సంచిక :71 పేజీలు 8 వెల : 5 బుధవారం 19 నవంబర్ 2025

విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV కేబుల్ TV చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను
జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్
UM TV
Contact : 94401 40418, 63038 17489



## ఎపిలో జోరుగా ధాన్యం కొనుగోళ్లు

ఇప్పటికే 2 లక్షల 36 వేల మెట్రిక్ టన్నులు

పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల



2లో..

## పదిరోజుల పాటు
### వైకుంఠం ఏకాదశి దర్శనాలు

- డిసెంబర్ 30 నుంచి జనవరి 8వరకు అవకాశం
- మొదటి మూడు రోజులు 300, శ్రీవాణి దర్శనాలు రద్దు
- పరకామణి కేసులో కుట్రదారులను చేదించాలని తీర్మానం
- టిటిడి బోర్డు సమావేశ వివరాలు వెల్లడించిన ఛైర్మన్

వైకుంఠ దర్శనాల ప్రారంభయ్యే మూడు రోజులు రూ.300 దర్శనం, శ్రీవాణి దర్శనం రద్దు చేయబడ్డాయని.. జనవరి 2 నుండి టికెట్ కేటాయింపు ఉంటుందని ప్రకటించింది..

## జల్ సంచయ్
### జన్ భాగీదారీ అవార్డులు

అగ్రస్థానంలో నిలిచిన తెలంగాణ రాష్ట్రం
కేంద్ర జలశక్తి శాఖ ప్రకటన



2లో..



## నేడు కడపలో అన్నదాత సుఖీభవ

### రైతులకు నగదు బదిలీ చేయనున్న చంద్రబాబు

కడప: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం కడప జిల్లాలో పర్యటించనున్నారు. కమలాపురం నియోజకవర్గంలోని పెండ్లిమర్రిలో 'అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్' కార్యక్రమంలో పాల్గొననున్నారు. అక్కడే రైతుల ఖాతాల్లో నగదు జమచేయనున్నారు. సిఎం పర్యటన సందర్భంగా పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం 1 గంటకు హెలికాప్టర్‌లో పెండ్లిమర్రికి చేరుకోనున్న సీఎం.. అనంతరం వెల్లటూరులోని మన గ్రోమోర్ ఎరువుల సెంటర్‌ను పరిశీలించనున్నారు. ఆ తర్వాత మధ్యాహ్నం 1.40 గంటలకు పెండ్లిమర్రిలో నిర్వహించే ప్రజావేదిక ప్రోగ్రాంలో చంద్రబాబు పాల్గొంటారు. బుధవారం నాడు సాయంత్రం 4.20 గంటలకు చిన్నదొరసారి పల్లెలో రైతులతో సీఎం చంద్రబాబు ముఖాముఖి మాట్లాడనున్నారు. అలాగే, సాయంత్రం 5.15 గంటలకు వెల్లటూరులో పార్టీ స్థానిక నేతలతో కీలక సమావేశం నిర్వహించనున్నారు. ఆ తర్వాత సాయంత్రం 6.40 గంటలకు కడప ఎయిర్‌పోర్ట్ నుంచి సీఎం చంద్రబాబు విజయవాడకు తిరిగి పయనం కానున్నారు.



2లో..

## దండకారణ్యం నుంచి ఎపిలోకి నక్సల్స్

పలు జిల్లాల్లో ఆపరేషన్ నిర్వహించిన పోలీసులు

ఏలూరులో 15మందిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం

ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, కాకినాడ, అల్లూరి జిల్లాల్లో సెర్చింగ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే కాకినాడ జిల్లా కొప్పవరంలో ఇద్దరు మావోయిస్టులను అరెస్టుచేశారు. అలాగే ఏలూరులో 15 మంది మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. అల్లూరి జిల్లాలో మంగళవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌పై ఏపీ ఇంటెలిజెన్స్ చీఫ్ మహేశ్ చంద్ర కీలక ప్రకటన చేశారు. ఛత్తీస్‌గఢ్‌లోని పరిణామాలతో మావోయిస్టులు ఏపీకి రావాలని చూస్తున్నారని మహేశ్ చంద్ర తెలిపారు. మావోయిస్టు కార్యకలాపాలపై నిఘా ఉంచామని పేర్కొన్నారు.




2లో..

## అధైర్యపడకండి...
### అన్నదాతలకు అండగా ఉంటాం

- 21న జాతీయ రహదారుల దిగ్బంధం
- పత్తి, సోయాబిన్ పంటలను వెంటనే కొనాలి
- పత్తి రైతులకు అండగా ప్రభుత్వం నిలవాలి
- ఆదిలాబాద్ పత్తి మార్కెట్ సందర్శించిన కెటిఆర్

నేరడిగొండలో కొనుగోలు కేంద్రాల పరిశీలన మళ్లీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనన్న కెటిఆర్





## కేంద్రం నిర్దేశించిన లక్ష్యంలో మేమూ భాగస్వామ్యం

- 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమిలో 10శాతం ఉంటాం
- ఫ్యూచర్ సిటీ, ట్రిపుల్ ఆర్, మూసీ రివర్ ఫ్రంట్‌తో మార్పు
- వేగంగా అనుమతులు లభిస్తేనే పురోగతి సాధ్యం
- పట్టణాభివృద్ధి మంత్రుల ప్రాంతీయ సమావేశంలో రేవంత్ రెడ్డి



2లో..

బోధన, అభ్యాసం, పరిశోధనలను మెరుగుపరచడానికి అత్యాధునిక డిజిటల్ హబ్‌గా పనిచేస్తుంది. టెక్నాలజీ ద్వారా నాణ్యమైన విద్యను అందించనున్నది. తెలంగాణలో విద్యా ప్రమాణాలు పెంచడంతో పాటు వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేసారు.



2లో..

## పేరుమార్చి బనకచర్ల నిర్మాణం

ఎపి తీరుపై పాటిల్ మందు అభ్యంతరం

ఢిల్లీలో తెలంగాణ మంత్రి ఉత్తమ్ వెల్లడి



2లో..

## అర్బన్ నక్సల్స్ ఉచ్చులో పడొద్దు

బతికున్న వారు వెంటనే లొంగిపోవావాలి

కేంద్రమంత్రి బండి సంజయ్ హితవు

## చిన్న పిల్లల మిస్సింగ్ కేసులు
### దత్తత నిబంధనలు సరళీకరించాలని సుప్రీం సూచన

న్యూఢిల్లీ: ఇటీవల పలు రాష్ట్రాల్లో చిన్నారుల మిస్సింగ్ పై మీడియాలో వార్తలు సుప్రీంకోర్టు దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో చిన్నారుల మిస్సింగ్‌పై న్యాయస్థానం ఆందోళన వ్యక్తం చేసింది. ప్రతి ఎనిమిది నిమిషాలకొక చిన్నారి మిస్ అవుతున్నారనే వార్తలు వస్తున్నాయని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీవీ నాగరత్న తెలిపారు. ఈ క్రమంలో దత్తత నిబంధనలు సరళీకృతం చేయాలని సూచించారు. పిల్లల దత్తత నిబంధనలు కఠినతరంగా ఉండటం వల్ల అక్రమ పద్ధతుల్లో దత్తత తీసుకుంటున్నారని వ్యాఖ్యానించారు నాగరత్న. చిన్నారుల మిస్సింగ్ అంశంపై జిల్లాకు ఒక నోడల్ అధికారిని ఏర్పాటు చేయాలని గత విచారణలో సూచించింది సుప్రీంకోర్టు. తెలంగాణలో అక్రమ దత్తత వ్యవహారంలో పలు కేసులు బయటకు వచ్చాయని న్యాయవాది గుర్తుచేశారు. ఈ విషయంపై అన్ని రాష్ట్రాలతో సమావేశాలు నిర్వహించేందుకు కొంత సమయం ఇవ్వాలని కోరారు అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి.



# పదిరోజుల పాటు

## వైకుంఠం ఏకాదశి దర్శనాలు



**తిరుమల:** శ్రీవారి భక్తులకు శుభవార్త చెబుతూ తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది.. తిరుమల శ్రీవారి వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఈసారి పది రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనాలు కల్పించనున్నట్లు టీటీడీ ప్రకటించింది. డిసెంబర్ 30వ తేదీ నుండి వచ్చే సంవత్సరం జనవరి 8వ తేదీ వరకు భక్తులకు ఈ ప్రత్యేక దర్శనావకాశం అందుబాటులో ఉండనుంది. టిటిడి బోర్డు సమావేశ వివరాలను ఛైర్మన్ బిఆర్ నాయుడు మీడియాకు వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు భక్తుల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈసారి సాధారణ భక్తులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు టీటీడీ స్పష్టం చేసింది. పది రోజుల కాలంలో 182 గంటల దర్శన సమయం ఉండగా.. అందులో 164 గంటలు సాధారణ భక్తులకే ప్రత్యేకంగా కేటాయిస్తున్నట్లు టీటీడీ తెలిపింది. మొదటి 3 రోజులు రూ.300, శ్రీవాణి దర్శనాలు రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది.. వైకుంఠ దర్శనాల ప్రారంభయ్యే మూడు రోజులు రూ.300 దర్శనం, శ్రీవాణి దర్శనం రద్దు చేయబడ్డాయని.. జనవరి 2 నుండి టికెట్ కేటాయింపు ఉంటుందని ప్రకటించింది.. జనవరి 2వ తేదీ నుంచి 8వ తేదీ వరకు రూ.300 దర్శన టికెట్లు 15,000 వేల చొప్పున విడుదల చేయనున్నారు.. శ్రీవాణి దర్శనాలకు సంబంధించిన టికెట్లు 1,000 చొప్పున అందుబాటులో ఉంచుతారు.. ఈ టికెట్లు సాధారణ పద్ధతిలో ఆన్‌లైన్ ద్వారా జారీ అవుతాయి. మొదటి మూడు రోజులకు ఈ–డిప్ సిస్టమ్ ద్వారా అంటే, డిసెంబర్ 30, 31 మరియు జనవరి 1వ తేదీల దర్శనాలకు అనుమతి ఇస్తారు.. ఈ–డిప్ ద్వారా టికెట్లు కేటాయింపు జరుగుతుంది. నవంబర్ 27 నుంచి డిసెంబర్ 1వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ అవకాశం ఉంటుంది.. డిసెంబర్ 2న లాటరీ విధానంలో ఎంపికైన వారికి టోకెన్ల కేటాయిస్తారు.. టీటీడీ వెబ్‌సైట్‌తో పాటు.. మొబైల్ యాప్, వాట్సాప్ సిస్టమ్ ద్వారా కూడా రిజిస్ట్రేషన్, టోకెన్ కేటాయింపు పారదర్శకంగా జరుగుతుందని అధికారులు తెలిపారు. వైకుంఠ ద్వారా దర్శనం సందర్భంగా స్థానికులకు ప్రత్యేక కేటాయింపులు చేసింది టీటీడీ.. తిరుమల?తిరుపతి ప్రాంత భక్తులకు.. జనవరి 6, 7, 8 తేదీల్లో రోజుకి 5,000 టోకెన్లు కేటాయించ నున్నారు. ఈ ఏడాది వైకుంఠ దర్శనాల సందర్భంగా వీఐపీ బ్రేక్ దర్శనం, ప్రత్యేక దర్శనం ఏడు రోజులపాటు రద్దు చేయబడింది. అత్యవసరంగా వచ్చే ప్రముఖులకు మాత్రమే దర్శనం కల్పించబడుతుంది అని టీటీడీ స్పష్టం చేసింది.. క్యూలైన్‌లో నేరుగా నిల్చుని వచ్చే భక్తులకు కూడా వైకుంఠ ద్వార దర్శనం ఏర్పాట్లు చేస్తున్నట్లు టీటీడీ తెలిపింది. తిరుమలలో భారీ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో టీటీడీ అన్ని ఏర్పాట్లు ముమ్మరం చేసింది. కాగా, వైకుంఠ ద్వారా దర్శనానికి ప్రతీ ఏడాది భక్తులు తిరుమలకు పెద్ద సంఖ్యలు తరలివచ్చే విషయం విదితమే. ఇకపోతే పరకామణి కేసులో దోషులను కఠినంగా శిక్షించాలని, ఎవ్వరినీ వదలరాదని బోర్డు కోరింది.తితిదే ధర్మకర్తల మండలి సమావేశంలో కీలక తీర్మానం చేశారు. పరకామణి చోరీ ఘటనపై మరోసారి పోలీసులకు ఫిర్యాదు చేయాలని, లోక్ అదాలత్‌లో రాజీ వెనుక కుట్రదారులను తేల్చేలా విచారణ జరపాలని తీర్మానం చేశారు. గతంలో నమోదైన కేసు పరిధి పరిమితంగా ఉండటంతోపాటు, ఇటీవల కాలంలోనూ మరికొన్ని చోరీ ఘటనల దృష్ట్యా మరో కేసు నమోదు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు తిరుమల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని తీర్మానించారు. అలాగే అమరావతిలో వేంకటేశ్వరాలయం శంకుస్థాపనలో సిఎం పాల్గొంటారని ఛైర్మన్ బిఆర్ నాయుడు తెలిపారు.

### జల్ సంచయ్ జన్ భాగీదారీ అవార్డులు





న్యూఢిల్లీ: జల్ సంచయ్ జన్ భాగీదారీ విభాగంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచింది. కేంద్ర జలశక్తి శాఖ ప్రకటించిన ఆరో జాతీయ జల అవార్డులు–2024లో జాతీయ స్థాయిలో తెలంగాణ తొలి ర్యాంకును సాధించింది. కేంద్ర ప్రభుత్వం–2024లో ప్రారంభించిన ఈ కార్యక్రమం కింద.. తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 5,20,362 పనులని పూర్తిచేసింది. జల్ సంచయ్ జన్ భాగీదారీ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన రాష్ట్రాలకు భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం పురస్కారాలు ప్రదానం చేశారు. జల్ సంచయ్ జన్ భాగీదారీని ఉత్తమంగా అమలు చేసిన రాష్ట్రాలు, జిల్లాలు, స్థానిక సంస్థలకు కేంద్రప్రభుత్వం 100 అవార్డులను ప్రకటించింది. ఇందులో మూడు రాష్ట్రాలు, 67 జిల్లాలు, 6 మున్సిపల్ కార్పొరేషన్లు, ఒక పట్టణ స్థానిక సంస్థ, రెండు భాగస్వామ్య మంత్రిత్వ శాఖలు/విభాగాలు, రెండు పరిశ్రమలు, మూడు ఎన్‌జీఓలు, ఇద్దరు దాతలు, 14 మంది నోడల్ అధికారులు ఉన్నారు. క్షేత్రస్థాయిలో జల సంరక్షణలో ప్రజలు, సంఘాలు, కార్పొరేట్ సంస్థలను భాగస్వాములను చేసే లక్ష్యంతో ప్రారంభించిన ఈ కార్యక్రమం కింద.. రాష్ట్రాలను ఐదు జోన్లుగా విభజించారు. ప్రతి ఒక్కరూ కనీసం 10 వేల కృత్రిమ రీఛార్జి, స్టోరేజ్ నిర్మాణాలు చేపట్టాలని లక్ష్యంగా నిర్దేశిరచారు. ఇందులో రూఫ్‌టాప్ వాన నీటి సంరక్షణ, చెరువులు, కుంటలు, బావుల పునరుద్ధరణ కార్యక్రమాలను చేర్చారు. మంచి పనితీరు కనబరిచిన రాష్ట్రాలు, జిల్లాలు, మున్సిపల్ కార్పొరేషన్లను మూడు కేటగిరీలుగా విభజించి అవార్డులు ప్రకటించారు. మొదటి కేటగిరీలో ఎంపికైన వాటికి రూ.2 కోట్లు, రెండో కేటగిరీలో కోటి రూపాయలు, మూడో కేటగిరీలో రూ.25 లక్షల నగదు బహుమతి ప్రకటించారు. జిల్లాల విభాగంలో కేటగిరీ–1 కింద దక్షిణ జోన్ నుంచి మూడు జిల్లాలను ఎంపిక చేయగా.. ఆ మూడింటినీ తెలంగాణ రాష్ట్రం కైవసం చేసుకుంది. ఒక్కో జిల్లాకు రూ.2 కోట్ల చొప్పున మొత్తం రూ.6 కోట్ల నగదు బహుమతి అందజేసింది. ఆదిలాబాద్, నల్గొండ, మంచిర్యాల జిల్లాలు ఈ నగదు బహుమతిని సాధించాయి. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) ఏరియాలో జల సంరక్షణ చర్యలు చేపట్టినందుకు.. హైదరాబాద్ మెట్రో కార్పొరేషన్ నీటి సరఫరా, మురుగునీటి బోర్డు మున్సిపల్ కార్పొరేషన్ల విభాగంలో రెండో ర్యాంకు సాధించింది. రూ.2 కోట్ల నగదు బహుమతిని సొంతం చేసుకొంది. ఈ విభాగంలో కేటగిరీ–2లో వరంగల్, నిర్మల్, జనగామ, జిల్లాలు దక్షిణ జోన్‌లో తొలి మూడు స్థానాల్లో నిలిచి రూ.కోటి చొప్పున బహుమతి గెలుచుకున్నాయి.కేటగిరీ–3లో భద్రాద్రి కొత్తగూడెం, మహబూబ్‌నగర్ 1, 3 ర్యాంకుల్లో నిలిచి.. రూ.25 లక్షల చొప్పున నగదు బహుమతి సొంతం చేసుకున్నాయి. ఆదిలాబాద్, జగిత్యాల, కామారెడ్డి, కుమురం భీం ఆసిఫాబాద్, మెదక్, నిర్మల్, నిజామాబాద్, సంగారెడ్డి జిల్లాలకు నోడల్ అధికారిగా వ్యవహరించిన కేంద్ర జల సంఘానికి చెందిన ఎ.సతీశ్‌కు కూడా అవార్డు దక్కింది.

# ఎపిలో జోరుగా ధాన్యం కొనుగోళ్లు

అమరావతి:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు ప్రారంభమైందని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రాష్ట్రంలో నేటి వరకు 2 లక్షల 36 వేల మెట్రిక్ టన్నులు సేకరించాం.. గత ఏడాదితో పోల్చితే 36 శాతం అదనంగా కొనుగోలు చేశామన్నారు. గత ఏడాది ఈ సమయానికి లక్షా 81 వేల మెట్రిక్ టన్నులు సేకరించడం జరిగింది.. క్షేత్ర స్థాయిలో 16 వేల మంది సిబ్బంది పని చేస్తున్నారు.. గత ఏడాది 48 గంటల్లో రైతుల అకౌంట్లలో నగదు జమ చేస్తే, ఈ ఏడాది 24 గంటల్లోనే నగదు జమ చేస్తున్నాం.. ఇప్పటి వరకు 560 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశాం.. అలాగే, 32 వేల 793 మంది రైతుల దగ్గర ధాన్యం కొనుగోలు చేయడం జరిగింది అని మంత్రి నాదెండ్ల వెల్లడించారు.

ఇక, ఈ సారి 6 వేల 600 మంది కౌలు రైతుల నుంచి కూడా ధ్యానం కొనుగోలు చేశామని మంత్రి మనోహర్ పేర్కొన్నారు. రైతులకి ఇబ్బందులు కలగకుండా అవసరమైన రూ. 6 కోట్ల 34 లక్షల గన్ని బ్యాగ్స్ సిద్ధంగా ఉంచాం.. 32 వేల లారీలకు జీపీఎస్ అనుసంధానం చేసాం.. 50 వేల టార్పాలిలను సిద్ధం చేశాం.. ఇందులో 19 వేల టార్పాన్లను రైతు సేవ కేంద్రాల ద్వారా ఉచితంగా అందిస్తున్నాం.. 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పెట్టుకుందని మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పుకొచ్చారు.

# పేరుమార్చి బనకచర్ల నిర్మాణం



న్యూఢిల్లీ: పోలవరం–బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రభుత్వం పేరు మార్చి చేపడుతోందని, ఆ ప్రాజెక్టును పూర్తిగా వ్యతిరేకించామని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి పాటిల్‌తో భేటీ అనంతరం దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఏపీ ప్రాజెక్టును మహారాష్ట్ర, కర్ణాటక కూడా వ్యతిరేకిస్తున్నాయి. ఆ ప్రాజెక్టును పరిగణనలోకి తీసుకోవద్దని కేంద్రమంత్రిని కోరామని తెలిపారు. ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచేందుకు భూ సేకరణ కోసం కర్ణాటక జీవో జారీ చేసింది. 519 మీటర్లకంటే ఎక్కువ ఎత్తు పెంచవద్దని సుప్రీంకోర్టు స్టే ఉంది. స్టే ఉండగానే కర్ణాటక ప్రభుత్వం ఎత్తు పెంచేందుకు చర్యలు చేపట్టింది. కర్ణాటక ప్రభుత్వం తెచ్చిన జీవోను కేంద్రజల్‌శక్తి మంత్రి దృష్టికి తీసుకెళ్లాం. తెలంగాణలోని పలు ఇరిగేషన్ ప్రాజెక్టులను నిధులివ్వాలని కోరామని అన్నారు. మా ప్రభుత్వంలో కేఆర్‌ఎంబీ టెలిమెట్రీ స్టేషన్ పనుల్లో పురోగతి వచ్చింది. కేఆర్‌ఎంబీ టెలిమెట్రీ స్టేషన్ పనులు త్వరగా పూర్తి చేయాని అడిగాం.. మరో 20 టెలిమెట్రీ స్టేషన్ల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. ఫేజ్–2లో 9, ఫేజ్–3లో 11 నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారని ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు.

# కేంద్రం నిర్దేశించిన లక్ష్యంలో మేమూ భాగస్వామ్యం




హైదరాబాద్: హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడంతో పాటు కొత్త నగరాన్ని నిర్మించాలని భావిస్తున్నట్లు సిఎం రేవంత రెడ్డి వెల్లడించారు. ఫ్యూచర్ సిటీకి ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. తెలంగాణ రైజింగ్–2047 పేరుతో కొత్త ప్రణాళిక రూపొందించాం. ప్రపంచంలోనే ఆర్థికంగా ఎదిగిన దేశంగా భారత్‌ను అభివృద్ధి చేసేందుకు కేంద్రం కృషి చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాల్లో తెలంగాణ కూడా భాగమవుతుందన్నారు. అయితే తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాజెక్టులకు కేంద్రం త్వరగా అనుమతులు మంజూరు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు లభిస్తే హైదరాబాద్ అభివృద్ధి చెందుతుందని.. తర్వాత దేశ ఆర్థిక వ్యవస్థలో మరింత కీలకంగా మారుతుందని చెప్పారు. హోటల్ ఐటీసీ కోహినూర్‌లో నైరుతి రాష్ట్రాల పట్టణాభివృద్ధి మంత్రుల ప్రాంతీయ సమావేశంలో సీఎం మాట్లాడారు. రాష్ట్రాలకు కేంద్రం సహకరిస్తే దేశాభివృద్ధి మరింత వేగవంతమవుతుంది. కేంద్రం నిర్దేశించుకున్న 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీలో రాష్ట్ర వాటా 10 శాతం ఉండాలని భావిస్తున్నట్లు ఈ సందర్భంగా సిఎం వెల్లడించారు. జీడీపీలో ప్రధానంగా 5 మెట్రోపాలిటన్ నగరాలైన దిల్లీ, ముంబయి, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ దేశానికి ఎంతో కీలకంగా ఉన్నాయి. కేంద్రం సహకరించకుంటే రాష్ట్రాల అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. హైదరాబాద్ మెట్రో రైలు, ఆర్‌ఆర్‌ఆర్, మూసీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరించాల్సి ఉందన్నారు దేశానికి పెద్దన్నగా ఉన్న ప్రధాని మోదీ సహకరిస్తే అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయి. మోదీ గుజరాత్ మోడల్ రూపొందించుకున్నట్లే మేం తెలంగాణ మోడల్ తీసుకొచ్చాం. ఆయన సబర్మతి నది ప్రక్షాళన చేపట్టినట్లే మేం మూసీ పునరుజ్జీవం చేస్తున్నాం. గుజరాత్‌కు మోదీ ఇచ్చిన సహకారాన్నే మేం తెలంగాణకు కోరుతున్నాం అని వివరించారు. ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రాజకీయాలు చేద్దాం అని రేవంత్‌రెడ్డి అన్నారు. తరవాత అభివృద్ధి గురించే మాట్లాడుతామని అన్నారు. అభివృద్ధిలో దూసుకు వెళ్లాలన్నదే తమ అభిమతమని అన్నారు. మా పోటీ ఇతర రాష్ట్రాలతో కాదని, టోక్యో, సింగపూర్ లాంటి వాటితోనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, ఏపీ మంత్రి పొంగూరు నారాయణ, గుజరాత్ మంత్రి కనుభాయ్ మోహన్‌లాల్ దేశాయ్ తదితరులు పాల్గొన్నారు.

### అర్బన్ నక్సల్స్ ఉచ్చులో పడొద్దు



వేములవాడ:అర్బన్ నక్సల్స్ పట్టణాల్లో జల్సా చేస్తున్నారని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. మావోయిస్టుల మరణాలకు అర్బన్ నక్సల్స్ కారకులని తెలిపారు. నక్సల్స్‌కు సపోర్ట్ చేసిన అర్బన్ నక్సల్స్ ద్రోహులని అభివర్ణించారు. తక్షణమే తుపాకీ వీడి జన జీవన స్రవంతిలో కలవాలని మావోయిస్టులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచించారు. వారిని చూసి మోసపోవద్దంటూ ప్రజలకు ఆయన స్పష్టం చేశారు. మంగళవారం వేములవాడలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఏ పార్టీ అధికారంలో ఉన్నా.. పైరవీలు చేసుకుంటూ ఆస్తులు పోగేసుకుంటున్నారని అర్బన్ నక్సల్స్‌పై నిప్పులు చెరిగారు. వారి మాటలు నమ్మి అమాయక,పేద ప్రజలు తుపాకీ పట్టి అడవుల్లో తిండి తిప్పలు లేకుండా తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరో 4 నెలల గడువు మాత్రమే ఉదంటూ ఈ సందర్భంగా మావోయిస్టులకు ఆయన గుర్తు చేశారు. వచ్చే మార్చి నాటికి మావోయిజాన్ని అంతం చేసి తీరుతామని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మారేడుమిల్లి ఏజెన్సీ ప్రాంతంలో మంగళవారం తెల్లవారుజామున భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. దీనిలో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు, అగ్రనేత హిడ్మాతోపాటు పలువురు మావోయిస్టులు మరణించారు. వారి మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం రంప చోడవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ నేపథ్యంతో ఆ ప్రాంతంలో భారీగా పోలీసులను మోహరించారు. మరోవైపు 2026 మార్చి నెలాఖరు నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలిస్తామని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆపరేషన్ కగార్‌ను తెరపైకి తీసుకు వచ్చి.. మావోయిస్టులు లక్ష్యంగా వారి ప్రభావిత ప్రాంతాల్లో భద్రతా బలగాలతో కూంబింగ్ నిర్వహిస్తోంది. దాంతో వేలాది మంది మావోయిస్టులు మరణించారు. వందలాది మంది ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. భారీగా మావోయిస్టులను అరెస్ట్ చేశారు. మార్చి నెలాఖరు నాటికి మావోయిస్టులను నిర్మూలించడమే లక్ష్యంగా కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో బండి వ్యాఖ్యలు ప్రాధన్యం సంతరించుకున్నాయి.

### దండకారణ్యం నుంచి ఎపిలోకి నక్సల్స్



విజయవాడ: మావోయిస్టుల కదలికలతో ఏపీలో హై అలర్ట్ కొనసాగు తోంది. అడవిలో నుంచి ఏపీకి వచ్చిన మావోయిస్టుల కోసం భద్రతాబ లగాల గాలింపు చర్యలు చేపట్టాయి. ఇప్పటికే విజయవాడలో 27మంది మావోయిస్టులను అరెస్టు చేసిన పోలీసులు.. ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, కాకినాడ, అల్లూరి జిల్లాల్లో సెర్చింగ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే కాకినాడ జిల్లా కొప్పవరంలో ఇద్దరు మావోయిస్టులను అరెస్టుచేశారు. అలాగే ఏలూరులో 15 మంది మావోయిస్టులను అదుపు లోకి తీసుకున్నట్లు సమాచారం. అల్లూరి జిల్లాలో మంగళవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌పై ఏపీ ఇంటెలిజెన్స్ చీఫ్ మహేశ్ చంద్ర కీలక ప్రకటన చేశారు. ఛత్తీస్‌గఢ్‌లోని పరిణామాలతో మావోయిస్టులు ఏపీకి రావాలని చూస్తున్నారని మహేశ్ చంద్ర తెలిపారు. మావోయిస్టు కార్యకలాపాలపై నిఘా ఉంచామని పేర్కొన్నారు. మావోయిస్టుల కదలికపై ఇంటెలిజెన్స్ నుంచి రెండు రోజుల క్రితం పక్కా సమాచారం వచ్చిందని చెప్పారు. మావోయిస్టులు ఏపీ నుంచి కార్యకలాపాలను తిరిగి ప్రారంభించాలని చూశారని వెల్లడించారు. అలాగే ఏపీలోని ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, కాకినాడ జిల్లాల్లో 31 మంది మావోయిస్టులను అరెస్టు చేశామని మహేశ్ చంద్ర తెలిపారు. అరెస్టయిన వారిలో 9 మంది మావోయిస్టులు కేంద్ర కమిటీ సభ్యుడు దేవ్‌జీ అనుచరులుగా గుర్తించామని వెల్లడించారు. మిగిలినవారంతా సౌత్ బస్తర్ జోనల్ కమిటీ సభ్యులు అని పేర్కొన్నారు.

### వైకాపా అధికార ప్రతినిధి కారుమూరు అరెస్ట్

**కూకట్‌పల్లిలో అదుపులోకి తీసుకున్న తాడిపత్రి పోలీసులు**

హైదరాబాద్: వైకాపా అధికార ప్రతినిధి కారుమూరు వెంకట్‌రెడ్డిని ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో తాడిపత్రి పోలీసులు ఆయన్ను అరెస్ట్ చేసి తీసుకెళ్లారు. వెంకట్‌రెడ్డిపై ఏపీలో పలు కేసులు నమోదయ్యాయి. తిరుమల పరకామణి కేసులో ఫిర్యాదుదారు సతీశ్‌కుమార్ ఈనెల 14న తాడిపత్రి సమీపంలో రైల్వేట్రాక్ పక్కన హత్యకు గురయ్యారు. దీనిపై ఏపీ పోలీసుల దర్యాప్తు వేగంగా కొనసాగుతోంది. అయితే రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీసేలా వ్యవహరించడంతో పాటు సీఎం చంద్రబాబుపై వెంకట్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. కర్నూలు బస్సు ప్రమాద ఘటన తర్వాత ఓ టీవీ ఛానల్ డిబేట్‌లో రాష్ట్ర ప్రభుత్వం, సీఎంపై వెంకట్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో తాడిపత్రి తెదేపా నేత ప్రసాదనాయుడు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# అధైర్యపడకండి...



ఆదిలాబాద్: రైతులు ఎవరూ అధైర్య పడకండి, మీకు అండగా బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ ఎల్లవేళలా అండగా ఉంటామని రైతులకు కేటీఆర్ ధైర్యం చెప్పారు. మళ్ళీ బీఆర్ఎస్సే అధికారంలోకి వస్తుంది.. రైతుల సమస్యలు పరిష్కారం చేస్తామని ఆయన అన్నారు. కేసీఆర్ హయాంలో రైతులకు ఎటువంటి కష్టం లేకుండా చూసుకున్నామని, ఊరూరా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రతీ ధాన్యం గింజ కొన్నామని కేటీఆర్ గుర్తుచేశారు. ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం నేరడిగొండ జిన్నింగ్ మిల్లు వద్ద సోయాబీన్, మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మళ్లీ బీఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని, రైతుల సమస్యలను పరిష్కరిస్తుందని కేటీఆర్ అన్నారు. రైతులు అధైర్య పడకూడదని, రైతులకు అండగా బీఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కేసీఆర్ ఎల్లావేళలా అండగా ఉంటారని అన్నదాతలకు ధైర్యం చెప్పారు. కేసీఆర్ హయాంలో రైతులకు ఎటువంటి కష్టం లేకుండా చూసుకున్నామని, ఊరూరా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రతీ ధాన్యం గింజ కొన్నామని గుర్తుచేశారు. పండించిన పంట కొనే దిక్కులేక, పట్టించుకొనే నాథుడు లేక సంక్షోభంలో చిక్కుకున్న రైతాంగానికి బాసటగా నిలవాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. మద్దతు ధర అందక దగాపడ్డ రైతులకు భరోసా ఇచ్చేందుకు పోరుబాట పట్టేందుకు సన్నద్ధమైంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుతో రాష్ట్రంలో రైతులు పడుతున్న అష్టకష్టాలను ఎలుగెత్తి చాటాలని నిశ్చయించింది. ఇందులో భాగంగా కేటీఆర్ ఆదిలాబాద్ పత్తి మార్కెట్ యార్డును సందర్శించారు. బోథ్ నియోజకవర్గంలోని నేరడిగొండ జిన్నింగ్ మిల్లు వద్ద సోయాబీన్, మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్, కోవా లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న, బాల్క సుమన్, దివాకర్ రావు, కోనేరు కోనప్ప తదితరులు పాల్గొన్నారు.

# నిండుగర్భిణి మృతి

హైదరాబాద్: సంతానం కలగాలని ఐవీఎఫ్ చికిత్స తీసుకుని, కవల పిల్లల కోసం ఆనందంగా ఎదురుచూస్తున్న ఆ దంపతుల జీవితం, కొద్ది గంటల్లోనే విషాదాంతమైంది. కడుపులోనే కవలలు కన్నుమూయడంతో ఆ షాక్‌కు తట్టుకోలేక నిండు గర్భిణి అయిన భార్య కూడా తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయింది. అయితే ప్రేమగా చూసుకున్న భార్య, కలలుగన్న కవలలు కనుమరుగు కావడంతో ముత్యాల విజయ్ అనే యువకుడి గుండె పగిలిపోయింది. శోకసంద్రంలో మునిగిన ఆ భర్త తన జీవితం ఇక శూన్యమని భావించి, శంషాబాద్‌లోని తమ ఇంట్లోనే ఆత్మహత్యకు పాల్పడిన హృదయ విదారక ఘటన ఆ ప్రాంతాన్ని కన్నీటిలో ముంచేసింది. బెంగళూరుకు చెందిన ముత్యాల విజయ్ (40), అతని భార్య శ్రావ్య (35) ఏడాదిన్నర కిందట శంషాబాద్‌కు వలస వచ్చి స్థిరపడ్డారు. విజయ్ ఎయిర్‌పోర్టులో ఉద్యోగం చేస్తున్నాడు. సంతానం లేని ఈ దంపతులు ఐవీఎఫ్ చికిత్స తీసుకోవడంతో భార్య గర్భం దాల్చారు. అందులోనూ కవలలు పెరుగుతున్నారని తెలియడంతో వారి ఆనందానికి అవధులు లేవు. దాదాపు ఎనిమిది నెలల గర్భిణి అయిన శ్రావ్యతో ఆ ఇల్లు సంతోషంతో నిండిపోయింది. కవలల రాక కోసం ఇద్దరూ ఎన్నో ప్రణాళికలు వేసుకున్నారు. అయితే, 16వ తేదీ రాత్రి, శ్రావ్యకు అకస్మాత్తుగా కడుపు నొప్పి మొదలైంది. కుటుంబ సభ్యులు ఆమెను వెంటనే అత్తాపూర్‌లోని ఆసుపత్రికి తరలించారు. అక్కడ డాక్టర్లు చెప్పిన విషయం ఆ దంపతులకు పిడుగుపాటు లాంటిది. గర్భంలో పెరుగుతున్న కవలలు ఇద్దరూ మృతి చెందారని వైద్యులు ధృవీకరించారు. ఈ వార్త తెలుసుకుని తట్టుకోలేక శ్రావ్య అక్కడే స్పృహ కోల్పోయింది. మెరుగైన వైద్యం కోసం ఆమెను గుడిమల్కాపూర్‌లోని మరో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూనే శ్రావ్య తుదిశ్వాస విడిచింది. ప్రేమగా చూసుకున్న భార్య, కలలుగన్న కవలలు కొద్ది గంటల వ్యవధిలోనే దూరమవడంతో భర్త ముత్యాల విజయ్ పూర్తిగా కుంగిపోయాడు. తన జీవితాన్ని ముందుకు నడపడానికి ఉద్దేశించిన నాలుగు ప్రాణాలు కళ్లముందే కనుమరుగు కావడాన్ని ఆయన జీర్ణించుకోలేకపోయారు. ఈ తీరని బాధతో శంషాబాద్‌లోని తమ ఇంట్లోనే విజయ్ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. దంపతు మృతితో వారి కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

### హైదరాబాద్‌లో మరోమారు ఐటి దాడులు

హైదరాబాద్: నగరంలో మరోసారి ఐటీ దాడులు కలకలం రేపింది. ప్రముఖ హోటళ్ల ఛైర్మన్‌లు, డైరెక్టర్ ఇళ్లలో సోదాలు చేపట్టారు. హైద్రాబాద్ కేంద్రంగా నడుస్తున్న హోటల్స్ బిజినెస్‌పై ఐటీ సోదాలు నిర్వహించారు. మొత్తం 30 చోట్ల ఏకకాలంలో ఇన్కమ్ టాక్స్ అధికారులు సోదాలు చేపట్టారు. పిస్తా హౌస్, షాగ్ హౌస్, మేహిఫెల్ హోటల్లో యజమానుల ఇళ్లలో తనిఖీలు చేపట్టారు. పిస్తా హౌస్, షాగౌస్ , మేహిఫెల్ హోటల్స్ ప్రతి ఏటా వందల కోట్లు వ్యాపారం చేస్తున్నాయి. ఈ హోటల్స్ ప్రధాన కార్యాలయంలో ఐటీ అధికారుల తనిఖీలు కొనసాగాయి. రాజేంద్రనగర్‌లోని పిస్తా హౌస్ ఓనర్ మహమ్మద్ మజీద్, మహమ్మద్ ముస్తాన్ ఇళ్లల్లో ఐటీ అధికారులు సోదాలు చేసారు. ఈ క్రమంలో రికార్డుల్లో చూపిన ఆదాయం, నిజమైన ఆదాయం మధ్య వ్యత్యాసం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. హవాలా, నకిలీ లావాదేవులు, అనుమానాస్పద ట్రాన్సాక్షన్ ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ట్యాక్స్ చెల్లింపులో వ్యత్యాసం ఉన్నట్లు ఐటీ అధికారులు గుర్తించారు. పిస్తా హౌస్ ఓనర్ మజీద్ నివాసంలో ఆరు బృందాలు సోదాలు జరుపుతున్నాయి. పిస్తా హౌస్‌లో పనిచేసే వర్కర్ల ఇళ్లల్లోనూ, వర్కర్లకు కల్పించిన వసతి నివాసాల్లోనూ సోదాలు జరుగుతున్నాయి. వారికి సంబంధించిన ఫోన్లు, కంప్యూటర్లను ఐటీ అధికారులు చెక్ చేశారు. ఫోన్లలో, కంప్యూటర్లో ఉన్న డేటాను ఐటీ శాఖకు సంబంధించిన హ్యాకర్లు విశ్లేషిస్తున్నారు. అయితే పిస్తా హౌస్ అకౌంటెంట్ మాత్రం అందుబాటులోకి రాని పరిస్థితి. బినామీల పేర్లతో ఆస్తులు ఉన్నట్లు ఆరోపణల నేపథ్యంలో వర్కర్ల ఇళ్లలోనూ సోదాలు జరుగుతున్నాయి. సోదాల్లో కీలకమైన డాక్యుమెంట్స్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కంప్యూటర్ కి సంబంధించిన హార్డ్ డిస్కులు, కీలక పత్రాన్ని సీజ్ చేశారు. అంతే కాకుండా వర్కర్ల నుంచి ఐటీ అధికారులు కీలక సమాచారం రాబట్టినట్లు సమాచారం. కాగా.. సుమారు 600 మంది పైగా ఐటీ అధికారులు 30 బృందాలుగా ఏర్పడి నగరంలోని వివిధ ప్రాంతాల్లో సోదాలు జరిపారు.

# విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావాలి: డాక్టర్ రాయుడు

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**




ఆత్మకూరు: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం రక్తదానం పై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ రాయుడు మాట్లాడుతూ విద్యార్థులు రక్తదానం పై అవగాహన పెంచుకోవాలని అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరం ఉన్నవారికి రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని, అలాగే రక్తదానం చేయడం వలన ఒకరి ప్రాణాలు నిలబెట్టిన వారు అవుతారని అన్నారు. ముఖ్యంగా శాస్త్ర చికిత్స మరియు గర్భిణీ స్త్రీలకు, రక్తహీనత బాధపడుతున్నవారికి రక్త దానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. ఆరోగ్యంగ ఉండి 18 సంవత్సరాలు దాటిన వారు రక్త శాతం 12 ఉన్న ప్రతి వ్యక్తి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని తెలిపారు అనంతరం డాక్టర్ కవిత మాట్లాడుతూ అకస్మాత్తుగా గుండెపోటుకు గురైన వారికి సి పి ఆర్( కార్డియాక్ పల్మోనరి అసోసినేయేషన్ ) పై పూర్తిగా అవగాహన కల్పించారు అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత గ్రూపు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పద్మావతి బాయ్ అధ్యాపకులు సాగర్ మరియు క్రిష్ణ, రామకృష్ణారెడ్డి, కంటి వైద్యులు షేక్షావలి, వైద్య సిబ్బంది ఇస్మాయిల్ జబి వుల్లా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**పరికరాలను పూర్తిస్థాయిలో వినియోగించాలి**

**కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

**వేములవాడ ఏరియా ఆసుపత్రికి సీఎస్ఆర్ కింద కోటి 80 లక్షలు విలువైన పరికరాలు అందజేత**

**హాజరైన ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఉదయం న్యూస్**



వైద్యులు రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సూచించారు. సీఎస్ఆర్ కింద వేములవాడ ఏరియా ఆసుపత్రికి అందించిన రూ. కోటి 80 లక్షల విలువైన వైద్య పరికరాలను మంగళవారం కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ థియేటర్, ఇతర విభాగాల్లో ఏర్పాటు చేసిన పరికరాలను పరిశీలించి, వాటి వినియోగం పై అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ దవాఖానలో మెరుగైన వైద్య సేవలు అందించాలని ఉద్దేశ్యంతో సీఎస్ఆర్ కింద కోటి 80 లక్షల రూపాయల విలువైన వైద్య పరికరాలను అందించామని తెలిపారు. వైద్యులు ఆయా పరికరాలను పూర్తిస్థాయిలో వినియోగించాలని ఆదేశించారు. ప్రజలు ఆయా సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు .ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టులను భర్తీ చేయాలని ఆదేశించారు.



ఈసీజీ మిషన్లు, మల్టీ మానిటర్, ఆటో క్లేవ్ లార్జ్, డైతీర్మి మిషన్, డబుల్ డోర్ ఓటిలైట్, అనస్థీషియా వర్క్ స్టేషన్, ఫెటల్ మానిటర్ సీటీజీ, ఈఎన్టీ సర్జికల్ మైక్రో స్కోప్, మార్చురీ క్యాబినెట్ ఫోర్ బాడీ, జనరల్ సర్జరీ ఓటి టేబుల్, ఎమర్జెన్సీ రికవరీ ట్రోలీ, చైర్ త్రీ సీటర్, ఈఎన్ టీ హెడ్ లైట్, సిరంజీ పంప్ యూనిట్, క్లినికల్ సక్షన్ ఆపరాటస్ పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. కార్యక్రమంలో ఆర్డీఓ రాధాభాయ్, తహసిల్దార్ విజయ్ ప్రకాశ్ రావు, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్య, జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న డిసిసి బ్యాంక్ సూర్యనారాయణ రెడ్డి.

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



కడప జిల్లా బద్వేల్ కుంభగిరి క్రాస్ రోడ్డు వద్ద వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకున్న డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి. లక్ష్మీ నరసింహ స్వామి వారి మూల నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అర్చకులు ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు... లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ నాగ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో బద్వేల్ పట్టణంలోని ఆనంద నిరాశ్రయుల వసతి గృహం లో నిరాశులకు పంచలు చీరలు పంపిణీ చేశారు.

# నూతన ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులు బాధ్యతలు స్వీకారం

**అరుకులోయ ఉదయం న్యూస్/**




అల్లూరి సీతారామరాజు జిల్లాఅరకులోయ నియోజకవర్గ టిడిపి నేతలురాష్ట్ర ఎస్టీ కమిషన్ కొత్త చైర్మన్‌తో పాటు సభ్యులు సోమవారం విజయవాడలో అంగరంగ వైభవంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ చోళ్ల బొజ్జరెడ్డి, సభ్యులు కిల్లో సాయిరాం, ఇతర సభ్యులను టీడీపీ అరకు నియోజకవర్గ నేతలు ప్రత్యేకంగా సన్మానించి, మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, మాజీ సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు వంతల పూర్ణ, అరకు నియోజకవర్గ తెలుగు యువత అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి దన్నాయికి రమేష్, యూనిటీ ఇంచార్జ్, వార్డు సభ్యుడు వంతల డేవిడ్, మాజీ ఎంపీటీసీ పట్టాసి రామన్న,టీడీపీ సీనియర్ నేత యూనిట్ ఇంచార్జ్ చట్టు అప్పలరాజు, బస్కి పంచాయతీ ప్రధాన కార్యదర్శి, కామేష్, క్లస్టర్ ఇంచార్జ్ కిల్లో మోహన్, పెద్దలబుడు పంచాయతీ అధ్యక్షులు పూజారి లక్ష్మిపతి, తదితరులు పాల్గొన్నారు.

# దొంగ అరెస్ట్ రిమాండ్ కు తరలింపు.

**ఉదయం న్యూస్ సి . బెలగల్ నవంబర్ 18.**



సి. బెలగల్ మండల పరిధిలోని తిమ్మం దొడ్డి గ్రామంలో నీ తెలుగు చిన్నారెడ్డి ఇంట్లో గత సెప్టెంబర్ 25వ తారీఖున దొంగతనం జరిగిన విషయం పాఠకులకు విధితమే. సదరు ఘటనపై క్రైమ్ నెంబర్155/2025 కేసును పోలీసులు నమోదు నమోదు చేశారు. ఈ కేసులో పలు అనుమానాలు ఉన్నప్పటికీ సి.బెళగల్ పోలీసులు ఈకేసును ఎంతో ప్రతిష్టాత్మక్తంగా తీసుకొని నిందితుని పట్టుకోవడం జరిగింది. ఈ దొంగతనం కేసు విషయమై పోలీసులుపాత నేరస్తులు మరియు గ్రామ ప్రజలను గ్రామంలో ఉన్న సిసి పుటేజీలను పరిశీలించి దొంగతనం చేసిన వ్యక్తి ఇదే గ్రామానికి చెందిన గిర్ని వెంకటేష్ (45) గా గుర్తించి చింతవాని పల్లె గ్రామమునకు పోవు దారిలో ఉన్న గుట్టల నాగమ్మ గుడి దగ్గర అనుమానాస్పదంగా తచ్చాడుచున్న అతనిని అదుపులోకి తీసుకొని విచారించగా దొంగతనానికి పాల్పడినట్లు నేరం ఒప్పుకున్నాడు. నిందితుడు దగ్గర నుంచి సుమారు 9 తులాల బంగారం ఆభరణాలు 55 తులాల వెండి మరియు లక్ష రూపాయల నగదును స్వాధీనపరచుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ కేసును చేదించిన సి. బెలగల్ఎస్సై యు వేణుగోపాల రాజు ఏ ఎస్ ఐ నాగయ్య, హెడ్ కానిస్టేబుల్ తిమ్మప్ప, మల్లికార్జున, సుధాకర్, భాస్కర్, సుదర్శన్, మరియు సత్యరాజు లను కర్నూలు డి.ఎస్.పి బాబు ప్రసాద్ అలాగే కోడుమూరు సిఐ తబ్రేజ్ అభినందించారు.

# కరీముల్లా కు నంది ఎక్స్ లెన్స్ అవార్డు ప్రధానం

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, నవంబర్ 17 :**



పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు షేక్ కరీముల్లా నంది ఎక్స్ లెన్స్ అవార్డు పురస్కారానికి ఎంపిక అయ్యారు. దాదాపు ఆయన మూడు పుష్కర కాలాల నుండి వివిధ పత్రికలలో, వివిధ ఛానల్లో పనిచేసిన అపార అనుభవం కరీముల్లా కు ఉంది. ఈ మేరకు సమాచారం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్రం వరంగల్ కు చెందిన రక్ష సోషల్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు బోయిని స్వరూప కరీముల్లా ను, నంది ఎక్స్ లెన్స్ అవార్డ్స్ ఎంపిక చేశారు. ఈ సందర్భంగా హన్మకొండ పట్టణంలోని వారాహి హెూటల్ నందు జరిగిన నంది పురస్కార మహెూత్సవం 2025 వేడుకలలో కరీముల్లా కు నంది అవార్డును ప్రధానం చేశారు. నంది అవార్డుతో పాటు రక్ష సోషల్ వెల్ఫేర్ సొసైటీ మెమొంటో, మెడల్, ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల నుండి ఎన్జీవోలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వివిధ రంగాలలో సేవ చేసిన వారిని గుర్తించి వారికి ఈ అవార్డులు అందజేసి ఘనంగా సన్మానించినట్లు సంస్థ అధ్యక్షురాలు బోయిని స్వరూప విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా పిడుగురాళ్ల పట్టణానికి చెందిన పలువురు పాత్రికేయులు కరీముల్లాకు శుభాకాంక్షలు తెలిపారు.

# హైవేలో జరుగుతున్నటువంటి యాక్సిడెంట్ ల నియంత్రణ

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఎన్ హెచ్ - హైవేలో జరుగుతున్నటువంటి యాక్సిడెంట్ ల నియంత్రణ గురించి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఈరోజు సంబంధిత అధికారులతో కలిసి ఆళ్ళగడ్డ -ఎన్ హెచ్- హైవే ను పరిశీలించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆళ్లగడ్డలో యాక్సిడెంట్ నియంత్రణలకు సంబంధించి సి ఐ- మరియు డి.ఎస్.పి కలెక్టర్ తో మాట్లాడం జరిగిందని ఆళ్లగడ్డ టిడ్కో గృహాల వద్ద కొద్దిరోజుల క్రితం యాక్సిడెంట్ జరిగి వ్యక్తి మృతి చెందడం జరిగిందని, టిడ్కో గృహాల వద్ద ఒకే రూటు ఉండటం వలన యాక్సిడెంట్లు జరుగుతున్నాయని దీనికి సంబంధించి త్వరలోనే సర్వీస్ రోడ్డు వేయాలని సంబంధిత అధికారులకు తెలియజేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆళ్ళ గడ్డ ఎంట్రన్స్ దగ్గర అండర్ బ్రిడ్జ్ మరియు భూమా ఘాట్ దగ్గర అండర్ బ్రిడ్జ్ కి ఎన్ హెచ్ హైవే వాళ్ళకి ప్రపోజల్ పెట్టడం జరిగిందని త్వరలోనే వీటన్నిటిని పూర్తి చేసి యాక్సిడెంట్ నియంత్రణకు కృషి చేయాలని సంబంధిత అధికారులకు తెలియజేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఎన్ హెచ్ హైవేలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

# ముఖ్యమంత్రి పర్యటనపై జిల్లా ఎస్పీ ఏర్పాట్లు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రి మండలంలో నేడు జరిగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనలో భాగంగా డిగ్రీ కళాశాల ఆవరణంలో బందోబస్తు గురించి పలు సూచనలు చేస్తున్న జిల్లా ఎస్పీ నచికేతన్ విశ్వనాథ్.వెల్లటూరులోని హెలిపాడ్ ను, కార్యకర్తల సమావేశం జరుగు స్థలమును, రచ్చబండ కార్యక్రమం జరిగే ప్రదేశాలను పరిశీలించిన కమలాపురం శాసనసభ్యుడు పుత్తాకృష్ణ చైతన్య రెడ్డి.

# భారత్ లో మత, కుల వివక్ష దాడులను అరికట్టాలి

**సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్**

**దాచేపల్లి, ఉదయం న్యూస్, నవంబర్ 18 :**



దళితులు, మైనార్టీలు, ఆదివాసీలపై దాడులను అరికట్టాలని సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం దాచేపల్లిలో ఎమ్మార్వో కి మెమొరండం ఇచ్చారు. ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ, కేంద్రంలో బిజెపి వచ్చిన తర్వాత దేశంలో దళితులు ఆదివాసీలు గిరిజనులు మైనారిటీలు ఎస్టీలపై అనేక రాష్ట్రాలలో దాడులు పెరిగాయి అన్నారు. మతపరమైన దాడులు కుల వివక్ష దాడులు పెరిగాయి అన్నారు. ఇలాంటి దాడులను జరగకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి, కొమెర వెంకటరావు, ప్రత్తిపాటి వెంకట నాగరాజు, కొండలు, నాసరయ్య, రామయ్య, ఆనంద్ కుమార్, బుర్రి కృష్ణారెడ్డి, వేముల వెంకటరెడ్డి, టి. సత్యనారాయణ, మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు గంగా, కే.సి.కెనాల్ అధికారులపై చర్యలు తీసుకోవాలి:- జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు డిమాండ్


**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



పాములపాడు:-తెలుగు గంగ, కేసి కెనాల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల.నాగరాజు అధికారులు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా డీవీఎంసీ మెంబర్ ఎల్.నాగరాజు మాట్లాడుతూ నంద్యాల జిల్లా, పాములపాడు మండలంలోని, వేంపెంట భానకచర్ల మధ్యలో నున్న నిప్పుల వాగు తవ్వకంలో అదే మాదిరిగా తెలుగు గంగ తవ్వకం లో తేలిన మట్టి రాయిని వెంపెంట దగ్గరలో వెలుగోడు రిజర్వాయర్ కాలువ వెంట డంపు చేస్తే ఆ మట్టిని బిలుకు రాయిని కొంతమంది కాంట్రాక్టర్లు రోడ్ల కని వెంచర్ల కని యదేచ్చగా వారి ట్రిప్పర్లు హిటాచీలు పెట్టి వేల క్యూబిక్ మీటర్లు తరలిస్తున్న తెలుగు గంగా అధికారులు కానీ కేసీ కెనాన్ అధికారులు కానీ ముడుపులు తీసుకొని చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. కాంట్రాక్టర్లు అక్రమంగా లక్షల రూపాయల మెటీరియల్ తీసుకుని సొమ్ము చేసుకుంటున్నా తెలుగుగంగ కేసీ కెనాల్ అధికారులకు ముడుపులు ముడుతున్నాయని అనుమానం వ్యక్తం చేస్తున్నాం. వెంటనే పని ప్రదేశంలో ఉన్న టిప్పర్లను హిటాచిని సీజ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రభుత్వానికి క్యూబిక్ మీటర్ కు కొంత చొప్పున కాంట్రాక్టలు ఇవ్వాలని ప్రతిపాదనలు ఉన్న అధికారులు ఆ ప్రతిపాదనలు గాలికి వదిలేసి సొంతంగా సొమ్ము చేసుకుంటున్నారనీ అన్నారు. వెంటనే ఈ తవ్వకాలపై జిల్లా కలెక్టర్ కి లోకాయుక్తకు ఫిర్యాదు చేస్తానని ఆయన హెచ్చరించారు.

# ప్రమాద బీమా ఇన్సూరెన్స్‌ను అందచేస్తున్న టిడిపి యువ నాయకుడు భూమా జగత్

**దొర్నిపాడు ఉదయం న్యూస్**



దొర్నిపాడు గ్రామానికి చెందిన దుర్వేసి నాగేంద్ర గత కొద్ది రోజుల క్రితం చింతకుంట్ల గ్రామం వద్ద బైక్ యాక్సిడెంట్ లో మృతి చెందడం జరిగింది. నాగేంద్ర కు టిడిపి సభ్యత్వ నమోదు ఉండడం వలన టిడిపి పార్టీ నుంచి ప్రమాద బీమా తరుపున ఇన్సూరెన్స్ 5 లక్ష ల రూపాయల చెక్ మంజూరు కావడం జరిగింది,టీడీపీ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి చేతుల మీదుగా నాగేంద్ర భార్య దుర్వేసి లక్ష్మి కి ఇన్సూరెన్స్ 5 లక్షల రూపాయల చెక్కును అందించడం జరిగింది. బాధిత కుటుంబ సభ్యులు సీఎం చంద్రబాబు నాయుడుకు మరియు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఉమ్రా యాత్రికుల హృదయ విధారక సంఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఉమ్రా యాత్రికుల హృదయ విధారక సంఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిమక్కా నుండి మదీనాకు వెళుతున్న ఉమ్రా యాత్రికుల బస్సుఎదురుగా వచ్చిన డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడం వల్లుభయానక అగ్ని ప్రమాదానికి గురైంది. ఈ దుర్ఘటనలో బస్సు పూర్తిగా దగ్ధమై, అందులో ప్రయాణిస్తున్న 42 మంది యాత్రికులు సజీవదహనమై దారుణంగా ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన ప్రాంతమంతా విషాద వాతావరణాన్ని నెలకొల్పింది.ఈ హృదయ విదారక సంఘటనపై గౌరవనీయులు శ్రీశైలం శాసనసభ్యులు శ్రీ బుడ్డా రాజశేఖరరెడ్డి గారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణించిన యాత్రికుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, ఈ ప్రమాదం పట్ల లోతైన విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గారు కోరారు.యాత్రికుల భద్రతకు మరింత బలమైన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు మరల జరుగకుండా సంబంధిత అధికారులు జాగ్రత్తలు పాటించాలని ఎమ్మెల్యే గారు అభ్యర్థించారు. ప్రమాదంలో మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, బాధిత కుటుంబాలకు అల్లాహ్ ధైర్యం ప్రసాదించాలని దుఆ చేశారు.

# 21న హ్యాండ్ బాల్ ఎంపిక పోటీలు

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



సిరివెళ్ల మండల పరిధిలోని యర్రగుంట్ల జడ్పీహెచ్ హైస్కూల్ నందు ఈనెల 21వ తేదీన జూనియర్ బాయ్స్ ఇంటర్ డిస్టిక్ హ్యాండ్ బాల్ ఎంపిక పోటీలో నిర్వహిస్తున్నట్టు జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ మహబూబ్ బాషా తెలిపారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎంపికైన క్రీడాకారులు పిడుగురాళ్లలో డిసెంబర్ 1,2 తేదీలంలో నిర్వహించే ఆంధ్రప్రదేశ్ 39 వ సబ్ జూనియర్ బాలికలు, మరియు 47 వ జూనియర్ బాయ్స్ ఇంటర్ నిర్వహించే పోటీలలో పాల్గొంటారని జడ్పీహెచ్ ప్రధానోపాధ్యాయుడు విజయ్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ సురేష్ తెలిపారు.సెలక్షన్లో పాల్గొని క్రీడాకారులు 21 తేదీన ఆధార్ కార్డు ఉదయం 10 గంటలకు తీసుకొని రావాలని తెలిపారు. ఇతర వివరాల కొరకు 9502386297,8985291148 నెంబర్లను సంప్రదించాలన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# డ్రగ్స్ మూలాలు పెకిలించివేయాలి

## నిరంతరం విస్తృత తనిఖీలు చేపట్టాలి
## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

ఉదయం న్యూస్




యువత, విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాల మూలాలను పెకిలించివేయాలని, డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చి దిద్దాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో పోలీస్, ఎక్సైజ్, వైద్య ఆరోగ్య, శిశు సంక్షేమ, విద్య తదితర శాఖల అధికారులతో జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాతుతూ మత్తు పదార్థాల వినియోగంతో కలిగే దుష్పరిణామాలపై బహిరంగ ప్రదేశాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్, ఎక్సైజ్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో విస్తృత తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. వైద్యులు రాసిన చీటీ లేకుండా మత్తు మందులను, ఇంజక్షన్లను మెడికల్ షాపుల్లో విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మెడికల్ దుకాణాలలో తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో స్నేహిత కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో విస్తృత అవగాహన కొనసాగించాలని అన్నారు. అవగాహన కార్యక్రమాల్లో పోలీసులను భాగస్వాములను చేయాలని తెలిపారు కరీంనగర్ సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ.. మత్తు పదార్థాల నిర్మూలనకు నిత్యం గస్తీ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రభుత్వ, ప్రైవేటు హాస్టళ్ళు, ఆర్టీసీ కార్గో, ప్రైవేట్ పార్సిల్ సంస్థలతోపాటు ఆన్లైన్ సంస్థలకు సంబంధించి గోదాములను తనిఖీ చేస్తున్నట్లు వివరించారు. డ్రగ్ డిడక్షన్ కిట్లు, పోలీస్ డాగ్ సేవలను వినియోగిస్తున్నామని అన్నారు. నాఖాబంధి చేపట్టి విస్తృత తనిఖీలు చేస్తున్నామని వెల్లడించారు. మాదక ద్రవ్యాలు వినియోగం, సరఫరా వంటి నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, పోలీస్, ఎక్సైజ్, విద్య, వైద్య, మహిళా శిశు సంక్షేమం, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులోని సమీకృత బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డివిఎంసి మెంబర్ లింగాల నాగరాజు

ఆత్మకూరు ఉదయం నుంచి ప్రతినిధి



ఇంటిగ్రేటెడ్ హాస్టల్ వార్డెన్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం 12-30 పెట్టవలసి ఉండగా 2 గంటలకు పెట్టడం ఎంత నిర్లక్ష్యం ఆత్మకూరు:-సమీకృత ఇంటిగ్రేటెడ్ బాలుర వసతి గృహంలో పనిచేసే వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల.నాగరాజు అధికారులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆత్మకూరు పట్టణంలోనీ, దుద్యాల రోడ్డులో ఉన్న సమీకృత ఇంటిగ్రేటెడ్ హాస్టల్ ను నంద్యాల జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల.నాగరాజు ఈ హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భ ంగా ఆయన మాట్లాడుతూ హాస్టల్లో సరైన సమయానికి పిల్లలకు భోజనం పెట్టకుండా 12:30 కు పెట్టాల్సిన మధ్యాహ్నం భోజనం దాదాపు రెండు గంటల ప్రాంతంలో భోజనాలు పెట్టడం దారుణం అన్నారు. 50 మంది విద్యార్థులకు మూడున్నరకిలోల చికెన్ పెట్టడం ఎంతవరకు సమంజసమని ఎద్దేవా చేశారు. బాత్రూములకు డోర్లు లేక పిల్లలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యం చాలా ఉందని కనీసం ఉదయం టిఫిన్ చేసిన టైం నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు త్రాగునీరు లేక పిల్లలు ఇబ్బందులకు గురవుతున్న పట్టించుకునే నాధుడే ఇక్కడ లేదని ఆయన అన్నారు. పుచ్చిపోయిన కూరగాయలు వండి విద్యార్థులకు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.
గత మూడు నెలల నుండి హాస్టల్ మరమ్మతులు చేస్తున్న వేస్టు బండలు, సిమెంట్, ఇసుక హాస్టల్ గదులు ముందే ఉందని ఆ బండలు ఆ మెటీరియల్ పిల్లలకు తట్టుకొని క్రిందపడే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. విద్యార్థులు ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు, కర్నూలు వివిధ ప్రాంతాల నుంచి వస్తే బాగా చూసుకోవాల్సిన వార్డెన్ నిర్లక్ష్యం వహిస్తే, పిల్లలు ఎవరికి చెప్పుకోవాలని ఆయన అన్నారు. తనిఖీ చేసే సమయంలో హాస్టల్ వార్డెన్ అందుబాటులో లేదని ఆయన అన్నారు. రూములకు బండ పరుపు కోసం సుమారు 6,90,000/- రూపాయలు ప్రభుత్వం కేటాయిస్తే నాసిరకం బండలు, నాసిరకం సిమెంటు వేసి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మరియు హాస్టల్లో సరిగ్గా సమయానికి భోజనం పెట్టకుండా, వార్డెన్ లేకపోయినా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో సమాధానం చెప్పాలని, కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ పై, హాస్టల్ వార్డెన్ పై, కాంట్రాక్టర్ పై నంద్యాలలో రేపు జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక(గ్రీవెన్స్)లో కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని ఆయన హెచ్చరించారు.

# నెల తర్వాతే తెలంగాణ స్థానిక ఎన్నికలు.!

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్






జూబ్లిహిల్స్ ఎన్నికల విజయంతో వెంటనే స్థానిక ఎన్నికలు నిర్వహిస్తారని అనుకున్నా. తెలంగాణ ప్రభుత్వం మరో నెల సమయం తీసుకోవాలని నిర్ణయించింది. దానికి కారణం తమ ప్రభుత్వం ఏర్పడినందుకు నిర్వహిస్తున్న సంబరాలే. ప్రజాపాలన సంబరాలను డిసెంబర్ ఒకటి నుంచి తొమ్మిది రోజుల పాటు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సంబరాలు ముగిసిన తర్వాత లోకల్ పోల్స్ కు వెళ్లాలని నిర్ణయించారు.
తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల పదవీ కాలం ముగిసి చాలా కాలం అయింది. కానీ బీసీ రిజర్వేషన్ల వివాదం కారణంగా అడుగు ముందుకు పడటం లేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి తీరుతామని కాంగ్రెస్ జీవోలు, ఆర్డినెన్స్ లు జారీ చేసింది.కానీ అవి ఎక్కడా వర్కవుట్ కాలేదు. అయినా జీవో ఇచ్చింది. ఆ జీవోపై స్టే వచ్చింది. 50 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించుకోవచ్చని.. హైకోర్టు, సుప్రీంకోర్టు కూడా చెప్పాయి. అంటే ఇక బీసీలకు మాత్రమే 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం సాధ్యం కాదని స్పష్టమయింది.పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలు నిర్వహించడమే రేవంత్ రెడ్డి ముందున్న మార్గం. ఇంకా ఎంతో కాలం ఎన్నికలను ఆపలేరు. ఇప్పటికే లోకల్ పోల్స్ జరగకపోవడం వల్ల గ్రామస్థాయి క్యాడర్ కు పదవులు లభించక అసంతృప్తితో ఉన్నారు. ప్రజాపాలన వారోత్సవాల్లోగా.. మరిన్ని పథకాలు అమలు చేసి..గ్రామీణ ప్రాంత ప్రజలకు మేలు చేసిన తర్వాత ఎన్నికలు పెట్టే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు.

# ఆత్మకూరులో ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా పాత్రికేయులకుఘన సన్మానం

ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి



పాత్రికేయ దినోత్సవం సందర్భంగా రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆకుల సలాం భాష సేవలు అభినందనీయం పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆదివారం జాతీయ మీడియా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం పట్టణంలోని రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త ఆకుల సలాం భాష ఆధ్వర్యంలో ఆత్మకూరు ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా పాత్రికేయులకు పూలమాలలు దుశ్యాలువులతో ఘన సన్మానం చేశారు ఈ సందర్భంగా పాత్రికేయ మిత్రులు మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త ఆకుల సలాం ఎన్నో కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి ఎంతో గొప్ప సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ మొందా తుఫాన్ లో నిరుపేద కుటుంబాలకు తన వంతు సహాయ%శీ% అందించి ప్రజలకు అండగా ఉంటూ నిత్యవసర సరుకులు బియ్యం, కూరగాయలు, తనకు తోచిన సహాయం చేస్తూ ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచారన్నారు జాతీయ మీడియా దినోత్సవం పురస్కరించుకున్న పాత్రికేయ సోదరులకు ఘన సన్మానం చేయడం ఎంతో గొప్ప విషయమని ఆకుల సలాం భాష తెలియజేశారు . ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్తలు సిరాజ్ వలి, మా భాష, సైఫుల్ల, నూర్, నబి రసూల్, పాత్రికేయులు పాల్గొన్నారు.

# ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేతకు గవర్నర్ ఆమోదం.!






హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

స్థానిక సంస్థల ఎన్నికలకు కొత్త దారులు ప్రజాప్రతినిధుల అవకాశాలకు మళ్లీ హరితపతాకం.
తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలంటే ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉండకూడదన్న నిబంధనకు రాష్ట్ర ప్రభుత్వం విధించిన అడ్డంకులు అధికారికంగా తొలగిపోయాయి. ప్రభుత్వం ఇటీవల తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా జారీ చేసిన ఆర్డినెన్సుకు రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. దీంతో దశాబ్దాలుగా అమలులో ఉన్న ఈ నిబంధన రద్దు అయింది స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలనే ఆసక్తి ఉన్న వేలాది మంది అభ్యర్థులకు కొత్త అవకాశాలు లభించనున్నాయి.
1994లో ఆవిర్భవించిన నిబంధన అప్పటి లక్ష్యం జనాభా నియంత్రణ:
1994లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జనాభా నియంత్రణను దృష్టిలో పెట్టుకొని ఈ నిబంధనను అమలు చేసింది. అప్పట్లో ఇద్దరికంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారు సర్పంచ్, వార్డ్ మెంబర్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేయకుండా నిరోధిస్తూ చట్టం ప్రవేశపెట్టారు. గ్రామీణ ప్రాంతాల్లో పెరుగుతున్న జనాభా వేగాన్ని తగ్గించేందుకు తీసుకున్న ఓ కీలక చర్యగా ఆ చట్టాన్ని పేర్కొన్నారు.
అయితే కాలక్రమేణా గ్రామీణ జనాభాలో మార్పులు, ప్రజల్లో పెరిగిన అవగాహన, కుటుంబ నియంత్రణపై ప్రభుత్వ కార్యక్రమాలు, సామాజిక మార్పులు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని తాజాగా ఈ నిబంధనను మొత్తంగా రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.
అభ్యర్థుల సందేహాలకు పూర్తి పరిష్కారం పోటీలోకి ఎవరికైనా అవకాశం:
గవర్నర్ ఆమోదంతో ఆర్డినెన్స్ అమల్లోకి రావడంతో ఇద్దరు పిల్లల నిబంధన ఇకపై ఎన్నికల అర్హతకు ముసుగు కాదు.
దీంతో:
ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలున్నా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయవచ్చు..
సర్పంచ్, వార్డు సభ్యుడు, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు అర్హత
గతంలో నిబంధన కారణంగా పోటీ చేయలేకపోయిన అభ్యర్థులకు మళ్లీ అవకాశం.
గ్రామీణ రాజకీయాల్లో కొత్త తరహా పోటీ కనిపించే అవకాశం
ప్రభుత్వ ఈ నిర్ణయం వెలువడిన వెంటనే అభ్యర్థులు, గ్రామ నాయకులు, రాజకీయ వర్గాల్లో భారీ చర్చ జరుగుతోంది. చాలా మంది ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తుండగా, కొందరు పాత నిబంధనలో ఉన్న ఉద్దేశాలను కూడా గుర్తు చేస్తున్నారు.
ప్రభుత్వం తాజా నిర్ణయం ప్రజాస్వామ్యంలో అర్హతలకు మరింత విస్తృతత.
స్థానిక పాలనలో పాల్గొనాలనే ఆసక్తిని జనాభా నిబంధనలతో పరిమితం చేయకూడదనే భావనతో ప్రభుత్వం ముందడుగు వేసిందని అధికార వర్గాలు సూచిస్తున్నాయి. గ్రామీణ అభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారంలో సామర్థ్యం, సేవాభావం వంటి అంశాలు ముఖ్యమని, కుటుంబ పరిమాణం ఆధారంగా ప్రజాస్వామ్య హక్కును నిరాకరించలేమని ప్రభుత్వం భావించినట్లు సమాచారం.
గ్రామీణ రాజకీయాల్లో నూతన వాతావరణం.
ఈ నిర్ణయం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కీలక ప్రభావం చూపనుంది. ఎన్నో మండలాల్లో, గ్రామాల్లో పోటీ చేయాలనుకునే నాయకులు ఇక ఎలాంటి అడ్డంకులు లేకుండా తమ నామినేషన్లు వేశారు. పాత నిబంధన కారణంగా రాజకీయాల్లో పాల్గొనలేకపోయిన అనేక మంది ఇప్పుడు తిరిగి రంగంలోకి రావడానికి సిద్ధమవుతున్నారు.

# క్రీడాకారులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి : అంకయ్య చౌదరి

ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి



ప్రతి ఒక్కరు చదువుతో పాటు క్రీడలను తప్పకుండా ఆ స్వా ది ం చా ల ని ఒంగోలు గౌతమి ఫౌండేషన్ చైర్మన్ అంకయ్య చౌదరీ గారు తెలిపారు. ఈ సందర్భంగా ఆత్మకూర్ %NTR KVK% స్టేడియం లో జరిగే రాష్ట్రస్థాయి అండర్ - 14,17 బాలబాలికల ఖోఖో క్యాంప్ ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని అన్నారు.రాష్ట్రస్తాయి లో నిర్వహించే ఉద్యోగ నియామకాల్లో 3 శాతం రిజర్వేషన్ కలదని ప్రతిఒక్కరూ జాతీయ అంతర్జాతీయ స్థాయి లో రాణించాలని తెలిపారు. క్రీడాకారులకు అన్ని విధాలుగా సహకరిస్తున్న శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి గారిని ధన్యవాదాలు తెలిపారు. రైల్వే వాలీబాల్ కోచ్ కృష్ణ యాదవ్ మాట్లాడుతూ శిక్షణ తీసుకొనే క్రీడాకారులకు బోజన వసతి కల్పించిన ఒంగోలు గౌతమి ఫౌండేషన్ సెక్రటరీ అంకయ్య చౌదరి గారికి ధన్యవాదాలు తెలిపారు. సింగిల్ విండో చైర్మన్ షాహబుద్దీన్ మరియు ఆసర్.నూర్ బేగ్ గారు మాట్లాడుతూ క్రీడాకారులకు స్టేడియం లో అన్ని ఏర్పాట్లు కల్పిస్తున్నారని ఆత్మకూర్ పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమ ంలో ఆత్మకూర్ వాలీబాల్ అసోసియేషన్ సెక్రటరీ కృష్ణ యాదవ్, ఖోఖో శిక్షకులు మహేబూబ్,కబడ్డీ శిక్షకులు వెంకటేశ్వర గౌడ్, బాక్సింగ్ శిక్షకులు ఉపేంద్ర, జబ్బర్, పాన్ మహమ్మద్ పాల్గొన్నారు.

## గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేసిన మహానుభావుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించిన నాయకులు



ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి

పాములపాడు శాఖ గ్రంథాలయం నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖ నాయకులు డాక్టర్ అయ్యంకి.వెంకట రమణయ్య, పాతూరి.నాగభూషణం, గాడిచర్ల.హరిసర్వోత్తమ రావు, డాక్టర్ ఎస్.ఆర్.రంగనాథన్ ల చిత్రపటాలకు టిడిపి సీనియర్ నాయకుడు కురువ.ఎల్లయ్య, గ్రంథాలయ అధికారి సి.వి.కృష్ణారెడ్డి,లు పాఠకులతో కలిసి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.
ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకుడు-కే.ఎల్లయ్య, గ్రంథాలయ అధికారి-సి.వి.కృష్ణారెడ్డి లు మాట్లాడుతూ ఆ మహానుభావులు గ్రంథాలయాల అభివృద్ధికి చేసిన సేవల గురించి వివరించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో పాఠకులు నాగిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, చంద్రుడు, వీరన్న, తదితరులు పాల్గొనడం జరిగింది.

# గజ్వేల్ పట్టణంలోని 1 కోటి 5 లక్షలతో న్యూ పత్తి మార్కెట్ శంకుస్థాప చేసిన

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్



గజ్వేల్ నందు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన, 3 కోట్లతో సమీకృత మార్కెట్ గజ్వేల్ నందు దుకాణ సముదాయాల నిర్మాణాలకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. హైమావతి, ఎంఎల్ సి యాదవ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి, ఆర్డీఓ చంద్రకళ, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ.గజ్వేల్ మార్కెట్ సంస్థకు ఆదాయం చేకూర్చడం కోసం దుకాణ నిర్మాణాలకు వెంటనే మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 3 కోట్లతో శాంక్షన్ ఇచ్చారుమా ప్రభుత్వ వచ్చిన తరవాత ప్రజాపాలన ద్వారా ప్రజలకు మేలు చెయ్యకనే ఆలోచకతో ఆరు గ్యారంటీలు ప్రజలకు అందజేయడం కోసం ఎంతగానో కృషి చేస్తున్నారు.
మా ప్రభుత్వం రాష్ట్రంలో 5 లక్షల కొత్త రేషన్ కార్డులను అందజేశాం. దేశంలో ఎక్కడ లేనటువంటి దారిద్యారేకకు దిగువన ప్రజలకు 12వేల కోట్లతో సన్నబియ్యం అందజేసే కార్యక్రమం చేపట్టాం.
ఇందిరమ్మ ఇళ్ల కోసం 10 సంవత్సరాల నుండి ఎదురుచూసిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశా నిర్మాణంలో ఉన్నాయి. నియోజకవర్గంలో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను ఆదేశించారు.
సిద్దిపేట పట్టణంలో ఇందిరమ్మ ఇల్లు పర్యవేక్షణ చేసినపుడు రాష్ట్రంలోనే రోల్ మెడల్ గా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో చాలా వేగంగా ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేస్తున్నందుకు కలెక్టర్ మరియు సిబ్బందిని అభినందించారు.50 వేల పైగా ఉద్యోగాలు లను భర్తీ చేశాం. నీరు పేద ప్రజలకు విద్యనేర్పాలని యంగ్ ఇండియా స్కూల్ లను కట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం.వైద్యం లో రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం, సి ఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రజలకు మేలు చేస్తుంది. విద్య వైద్యం సంక్షేమంపైన ప్రభుత్వం ఎక్కువగా ఖర్చు చేస్తుంది.మలిదశలో 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయబోతున్నాం.

# శ్రీ బాగ్ ఒడంబడికను వెంటనే అమలు చేయాలి

ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి



- ఒడంబడిక జరిగి 90 ఏళ్లు అయినా అమలు కాకపోవడం బాధాకరం:- డాక్టర్ డి.నాగన్న(సామాజిక రాయలసీమ రాష్ట్ర సాధన సమితి అధ్యక్షుడు)
ఆత్మకూరు:- శ్రీ బాగ్ ఒడంబడిక ఒప్పందాన్ని అమలు చేయాలని వాకర్స్ అసోసియేషన్ మరియు సామాజిక రాయలసీమ ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలోని, పాత బస్టాండ్ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్లే కార్డులు పట్టుకొని, ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భంగా సామాజిక రాయలసీమ రాష్ట్ర సాధన సమితి అధ్యక్షుడు %ఁ% సామాజికవేత్త డాక్టర్ డి.నాగన్న మాట్లాడుతూ శ్రీ బాగ్ ఒప్పందం జరిగి
నేటికీ దాదాపుగా 90 సంవత్సరాలు అయిందన్నారు.
ఈ ఒప్పందంలోని 4 అంశాలు ఏ ఒక్కటి ఇంతవరకు రాయలసీమ ప్రజలు సాధించుకోవడంలో విఫలమైనారనీ ఆవేదన వ్యక్తం చేశారు.
శ్రీ బాగ్ ఒప్పందంలోని అంశాలు
అనంతపురంలో యూనివర్సిటీ కేంద్రాన్ని స్థాపించాలనీ, కృష్ణ, తుంగభద్ర జలాలలో రాయలసీమ ప్రాజెక్టులకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి రాయలసీమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలనీ, ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత హైకోర్టు గాని రాజధాని గాని రాయలసీమ ప్రజలు ఏది కోరితే అది ఇవ్వాలనీ, రాయలసీమ ప్రాంతంలో నియోజకవర్గాలను పెంచి, కోస్తా జిల్లాలతో సమానంగా ఎమ్మెల్యే స్థానాలు ఉండేవిధంగా చూడాలనీ ప్లే కార్డులో పట్టుకొని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యా విహార్ హైస్కూల్ కరస్పాండెంట్ - గంజి.రాజశేఖర్, లలిత సీడ్స్ ప్రోప్రెటర్- శ్రీనివాసులు గౌడ్, లాయర్ నూర్ అహమ్మద్, భాస్కర్ రెడ్డి, గోవర్ధన్, రమేష్ బాబు, రఫిక్, టీచర్ రఘుస్వామి, వెంకటేష్, సీనియర్ జర్నలిస్టు సుబ్బారెడ్డి, సెరికల్చర్ అధికారి సుంకన్న, నాగేష్, రాయలసీమలోని వివిధ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



## తిరుమలలో ఆఫ్ లైన్ దర్శనం కల్పించాలి

**ఉదయం న్యూస్:-**



గతంలో తిరుమలలో భక్తుల కోసం ఆఫ్లైన్ దర్శనాలు ఉండేవి గ్రామీణ మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు వృద్ధులు దివ్యాంగులు ఈ దర్శన్ ద్వారా కూడా సులభంగా టిక్కెట్లు పొందే వీలుండేది కానీ ప్రస్తుతం ఆ సేవలు నిలిచిపోవడంతో వెంకటేశుడి దర్శనానికి భక్తులకు ఇబ్బందులు తప్పడం లేదని నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం బ్రాహ్మణకొట్కూరు గ్రామం తెలుగుదేశం నాయకుడు మిట్రీ సురేష్ ఆవేదన వ్యక్తం చేశాడు భక్తుల సౌకర్యం కోసం అంటూ ఇటీవల ఆన్లైన్ టికెట్ సర్వీసును టిటిడి తీసుకొచ్చింది కానీ సరైన సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడంతో గ్రామీణ ప్రాంత ప్రజలకు వెంకటేష్ నిదర్శనానికి ఇబ్బందులు తప్పడం లేదు టిటిడి వెబ్ సైట్ లో సర్వర్ సమస్యలు ఫ్లాట్లు క్షణాల్లో ఖాళీ కావడం మోసపూరిత వెబ్ సైట్లు పెరుగుతుండడం వంటివి భక్తుల్లో తీవ్ర ఆవేదన కలిగిస్తున్నాయని ఆయన అన్నారు గతంలో తిరుమలలో సీనియర్ సిటిజెన్లకు దివ్యాంగులకు ప్రత్యేకంగా కౌంటర్లు ఉండేవి సాధారణ భక్తులు తాము నిర్దేశిత సమయానికి వచ్చి స్వామివారి దర్శనం చేసుకునే సౌలభ్యం ఉండేది కానీ ప్రస్తుతం ఆ అవకాశం లేదు ఆన్లైన్ టికెట్ దర్శనాల కారణంగా వారికి ఆ సదుపాయాలలో అంతరాయం కలుగుతుంది ఇప్పటికైనా టిటిడి స్పందించి జిల్లా కేంద్రాలలో తిరిగి ఈ దర్శన్ కౌంటర్లను ప్రారంభించాలి. సీనియర్ సిటిజన్లో దివ్యాంగులు గ్రామీణ ప్రజల కోసం ఆఫ్లైన్ దర్శనాలను తిరిగి ప్రారంభించాలని మిట్రీ సురేష్ డిమాండ్ చేశారు

## మక్కా యాత్ర మృతులకు ఎమ్మెల్యే యరపతినేని సంతాపం

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, నవంబర్ 18 :**



మక్కా యాత్ర ప్రమాదంలో సజీవ దహనం అయిన 45 మంది హైదరాబాదీయుల మృతికి సంతాపం తెలియజేసిన గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు సంతాపం తెలియజేశారు. పవిత్రమైన మక్కాయాత్ర ప్రమాదంలో ఉమ్రా యాత్రకు వెళ్లిన 45 మంది హైదరాబాదీయులు సజీవ దహనం అవడం అనేది చాలా దురదృష్టకరం అన్నారు. ఒక డ్రైవర్ చేసిన తప్పిదం వల్ల ఒకే కుటుంబానికి చెందిన విశ్రాంత రైల్వే ఉద్యోగి నసీరుద్దీన్ కుటుంబానికి చెందిన 18 మంది చనిపోవడం అంటే ఇది అంతులేని విషాదం అని ఆవేదన వ్యక్తం చేశారు. మాటలకు అందని విషాదం అన్నారు. ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా మక్కా దర్శనం చేసుకుని, అల్లాహ్ ని ప్రార్థించి అందరూ బాగుండాలని చెప్పి కోరుకుంటారు అని అన్నారు. కానీ ఈ యాత్రలోనే ఈమధ్య ఇంత పెద్ద ఎత్తున సంఘటన ఎక్కడ కూడా జరగలేదు అన్నారు. ఇది జరగటం అనేది దురదృష్టకరం అని అన్నారు. దీనికి పూర్తిగా సంతాపం వ్యక్తం చేస్తున్నాను అని అన్నారు. అక్కడ ప్రభుత్వాలు ఇటువంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తన ఆవేదనను వ్యక్తం చేశారు.

## కోటిలింగేశ్వర స్వామి దేవాలయంలో స్వామికి అన్నాభిషేకం.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



కోటిలింగేశ్వర స్వామి దేవాలయంలో శివునికి అన్నాభిషేకం ఉదయం 11 గంటల నుండి శ్రీ కోటి లింగేశ్వర స్వామి వారికి భక్తులందరిచే అన్నాభిషేకం చేయబడింది. ఇందులో భక్తులు స్వయంగా అభిషేకం చేసుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి శేఖర్ అయ్యగారు వారి కుమారుడు జగదీష్ మరియు శివాలయం పూజారి జగదీష్ నందకుమార్ శ్రీ వాసవి సేవాసమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ పూరి సురేష్ శెట్టి రాకేష్ మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు పూజ అనంతరం ప్రసాద వితరణ చేయడం జరిగినది.

## కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

**కొండలు గుట్టలు అమ్ముకుంటున్న వీఆర్వోలు ఎమ్మార్వోలుఅటవీ భూములు సైతం కబ్జా, నిద్ర వ్యవస్థలో రెవెన్యూ, అటవీ అధికారులుప్రభుత్వ భూములు కాపాడాలంటూ ఆర్డీవోకు వినతి పత్రం సమర్పించిన సిపిఐ ఎం.ఎల్ బృందం-సిపిఐ ఎంఎల్ లిబరేషన్ స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్ చంద్రశేఖర్**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ నియోజకవర్గంలో శనివారం, ఆదివారం అదును చూసుకొని కబ్జాదారులు రోజురోజుకి మితిమీరి పోతున్నారని, దొంగల చేతికి బీగాలు ఇచ్చిన సామెతగా విఆర్ఓ ఎమ్మార్వో లే ఏ ఏ సర్వే నెంబర్లో ఎంత భూమి ఉందో అని కబ్జారాయులకు సహకరిస్తున్నారని, కలసపాడు మండలం శంఖవరం గ్రామ పొలం మామిళ్లపల్లె సమీపంలో అటవీ భూమి 50 ఎకరాలు పైగా చదును చేసిన అక్రమ దారులపై చర్యలు తీసుకొని ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలని, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్ .చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో డివిజనల్ అధికారికి గ్రీవెన్స్ సెల్ సందర్భంగా ఆ పార్టీ బృందం వినతి పత్రం సమర్పించారు. నియోజకవర్గంలోని కలసపాడు మండలం మామిళ్ళపల్లి గ్రామ సమీపంలోనీ కొండ పోరంబోకు భూమిపై అధికార పార్టీ నేతలు కన్నేసి కబ్జాకు పాల్పడి పెద్దపెద్ద యంత్రాల సాయంతో కొండను సైతం చదును చేసి సుమారు 50 ఎకరాలు పైగా ఆక్రమించుకుంటున్నారని , ఇందుకు కలసపాడు రెవెన్యూ అధికారులు లక్షలాది రూపాయలు ముడుపులు తీసుకొని సహకరిస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయని వారన్నారు. సర్వే నెంబర్ 2707లో వందలాది ఎకరాలు అటవి భూమిగా ఉందని, ఆ మేరకు ప్రభుత్వ రికార్డుల్లో కూడా అటవీ భూమిగా నమోదైనప్పటికీ భారీ యంత్రాలతో కొండలను సైతం యదేచ్ఛగా చదును చేస్తున్న అటు ఫారెస్ట్ అధికారులు కానీ, ఇటు రెవెన్యూ అధికారులు గానీ ఏమాత్రం పట్టించుకోకపోవడం దుర్మార్గం అన్నారు. నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బద్వేల్ మండలం తిప్పనపల్లి, వీరబల్లి దగ్గర గోపవరం మండలం శ్రీనివాసపురం దగ్గర, బి కోడూరు మండలం బద్వేల్, పోరుమామిళ్ల మెయిన్ రోడ్డు ఇరుపక్కల పోరుమామిళ్ల, కాసినాయన ,కలసపాడు వంటి ప్రాంతాలలో పెద్ద ఎత్తున ప్రభుత్వ భూములు అధికార పార్టీ నేతలు కబ్జా చేస్తున్న రెవెన్యూ అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పేదవాడు మూడు సెంట్లు ఇంటి జాగా కోసం ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే ఆదల బాధలుగా రెవెన్యూ అధికారులు పోలీసుల సాయంతో నిర్మించుకున్న ఇండ్లను కోల్చే అధికారులు ఎకరాలు ఎకరాలు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని ఫామ్ హౌస్ లను నిర్మించుకుంటుంటే రెవెన్యూ అధికారులు కండ్లకు గంతలు కట్టుకొని నిద్రపోతున్నారా అని ప్రశ్నించారు. ఇప్పటికే కలసపాడు మండలంతో పాటు నియోజకవర్గంలో ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూమిని కొండలు గుట్టలను అక్రమంగా సబ్ డివిజన్ చేసి ఆన్లైన్లో నమోదు కొరకు పెద్ద ఎత్తున లక్షలాది రూపాయలు చేతులు మారాయని వారన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు కుటుంబానికి రెండు మూడు ఎకరాల ప్రభుత్వ భూమి ఇవ్వాలంటే ఎన్నో చట్టాలు ,రూల్స్ చెప్తున్నా రెవిన్యూ అధికారులు కోట్లు విలువచేసే ప్రభుత్వ భూములను కండ్ల ముందే కబ్జాదారులు దోచుకుంటూ ఫామ్ హౌస్ లు నిర్మించుకుంటే రెవెన్యూ అధికారులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. తక్షణమే జిల్లా స్థాయి అధికారులతో నియోజకవర్గంలో ఉన్నత స్థాయి కమిటీ వేసి ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించి స్వాధీనం చేసుకొని పేద ప్రజలకు పంచాలని ఆయన కోరారు. స్పందించిన ఆర్డీవో గారు: సిపిఐ ఎంఎల్ బృందం పత్రిక క్లిప్పింగులు ఆర్డీవో గారి దృష్టికి తీసుకుపోవడంతో తక్షణమే ఆక్రమణకు గురైన కలసపాడు మండల భూములపై సాయంత్రం లోపు నివేదికలు తెప్పించాలని ఏవో గారికి ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కే .జకరయ్య ఏరియా కమిటీ సభ్యులు బాబు, మహబూబ్ బాషా, చంద్రపాల్, నారాయణ, శివరాం, పార్టీ నాయకులు ప్రవీణ్, సలీం , బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పోలకల్ గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

**ఉదయం న్యూస్. సి. బెలగల్ నవంబర్ 18**



సి బెళగల్ మండలపరిధిలోని పోలకల్ గ్రామ రైతు సేవా కేంద్రం నందు మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్ పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మంగళవారంనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఖరీఫ్లో సాగు చేసినటువంటి పత్తి పంటను సిసిఐకి అమ్మదలుచుకున్నవారు, వారు ఖచ్చితంగా 8 నుంచి 12% లోపల తేమ శాతాన్ని కలిగి ఉంటే అటువంటి పత్తిని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారు కొనుగోలు చేస్తారని తెలిపారు. అదేవిధంగా తేమ కలిగి ఉంటే ఆ పత్తిని రైతులు కచ్చితంగా ఆరబెట్టుకోవాలని తెలియజేశారు. ప్రస్తుతం సాగు చేస్తున్నటువంటి పంటలు శనగ పంట లో తీసుకోవాల్సినటువంటి సమగ్ర సస్యరక్షణ చర్యల గురించి వ్యవసాయ అధికారి తెలిపారు. ముందుగా విత్తనం వేసేటప్పుడు కచ్చితంగా విత్తన శు ద్ధి చేసుకోవాలన్నారు. విత్తన శుద్ధి ట్రైకోడెర్మా వీరిడి కానీ లేదా కార్బెండిజం లేదా మ్యాంకోజేబ్ తో కాని విత్తన శుద్ధి చేసుకోవాలని తెలియజేశారు. ముఖ్యంగా శనగ పంటలో శనగపచ్చ పురుగు ఆశిస్తుంది దీని నివారణకు పంట వేసిన 15 నుంచి 20 రోజుల నుంచి పురుగు సంతతి పై నిఘా ఉంచాలి. శనగపచ్చ నివారణకు ఎకరాకు నాలుగు నుంచి ఐదు చొప్పున లింగాకర్షణ బుట్టలను అమర్చాలి. ఈ బుట్టలో రెక్కల పురుగులు కనిపించిన వెంటనే ఒక లీటర్ నీటికి 5 %ఎశ్రీ% వేప నూనె లేదా ఐదు శాతం వేప గింజల కషాయాన్ని పిచికారి చేసుకొని మొక్కలపై పెట్టిన గుడ్లు పొదగకుండా నాశనం చేయడానికి ఈ కషాయాన్ని పిచికారి చేసుకోవాలని తెలిపారు. అక్కడక్కడ పక్షిస్తావరాలను ఏర్పాటు చేసుకోవాలి. అదేవిధంగా పంటకు నాలుగు వరుసలో సజ్జ గాని జొన్న గాని కంచ పంట వేసుకోవాల నీ శనగ పంటలో ముఖ్యంగా ఎండు తెగులు అధికంగా కనిపిస్తుంది. తెగులు సోకిన మొక్కలని నిలువుగా కాండం నిలువుగా చీల్చి చూస్తే ముదురు గోధుమ వర్ణం లేదా నలుపు చారులు స్పష్టంగా కనిపిస్తాయి. ఈ తెగులు నివారణకు ఒక లీటర్ నీటికి 1.5 గ్రాము టెబ్యు కొనజోల్ లేదా 10 గ్రాముల ట్రైకోడెర్మా విరిడిని ఒక కిలో విత్తనాలకు కలిపి విత్తన శుద్ధి చేయడం వల్ల మొక్క మొదటి దశలో తెగులు వృద్ధి చెందకుండా అరికట్టడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది ఏఈవోలు శిరీష హిమబిందు విఏఏ లలిత, శశికాంత్ ఎంపీఈఓ వెంకటేష్ ,భాస్కర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, ఆటల పోటీలు:- సి.వి.కృష్ణారెడ్డి (గ్రంథాలయ అధికారి)

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



పాములపాడు లో 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఈరోజు గ్రంథాలయ అధికారి సి.వి.కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు ఇన్చార్జి హెచ్ఎం పి.హైమవతి సమక్షంలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు మరియు ఎంపీయుపి ఉర్దూ స్కూల్ లో హెచ్ఎం- బద్రున్నీసా బేగంల సమక్షంలో విద్యార్థిని, విద్యార్థులకు స్కిప్పింగ్, మ్యూజికల్ చైర్స్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీయుపి ఉర్దూ స్కూల్ ఉపాధ్యాయులు నిజాముద్దీన్, జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులు శ్రీనివాసులు, రవీంద్ర నాయుడు, ద్రాక్షాయిని భాయి, భారతి, తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనడం జరిగిందని గ్రంథాలయ అధికారి సి.వి. కృష్ణారెడ్డి తెలిపారు.

## అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందాలి

**రాయచోటి ,నవంబర్ 18: (ఉదయం ప్రతినిధి)**



అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ఫలాలు అందాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు మంగళవారం అన్నమయ్య జిల్లాలోని రాయచోటి నియోజకవర్గం లోని చిన్నమండ మండలంలోని తన స్వగ్రామం బోరెడ్డిగారిపల్లి గ్రామంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు అధికారుల నుంచి వినతిపత్రాలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి తక్షణమే పలువురు అధికారులను ఆదేశించారు. పలు సమస్యలకు ప్రత్యక్షంగా పరిష్కారాన్ని అందించిన మంత్రి ప్రజల్లో విశేష విశ్వాసాన్ని నెలకొల్పారు. ప్రజలకు దగ్గరగా ఉంటూ పరిష్కారమే ప్రధానంగాప్రతి సమస్యకు తక్షణ స్పందన, సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రిగారికి పలువురు అధికారులు నాయకులు దుశలవాలతో పుష్పగుచాలతో ఘనంగా సన్మానించారు.. అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండల పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్న రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడాశాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ ఈరోజు పలు అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ప్రారంభించిన పనుల వివరాలు ఇవి:రామాపురం%-%లక్కిడిపల్లి రోడ్ నుండి ఎల్.ఆర్.పల్లి %ూఎజ% వరకు %జజ% రోడ్ నిర్మాణం. అంచనా వ్యయం: రూ. 10 లక్షలు. ప్రజలకు రాకపోకలు సులభం చేయడం, అత్యవసర వైద్య సేవలకు వేగవంతమైన రవాణా అందించడమే ఈ ప్రాజెక్ట్ లక్ష్యం. ఎల్.ఆర్.పల్లి %ూఎజ% కి కాంపౌండ్ వాల్ నిర్మాణం. అంచనా వ్యయం: రూ. 5 లక్షలు. ఆరోగ్య కేంద్రం భద్రత, శుభ్రత, భవిష్యత్ విస్తరణ దృష్ట్యా కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టబడింది. ఈ కార్యక్రమంలో మాట్లాడిన మంత్రివర్యులు, గ్రామాల అభివృద్ధి, రహదారి సదుపాయాల మెరుగుదల, ఆరోగ్య సేవల బలోపేతయప్రభుత్వం ప్రధాన లక్ష్యాలుగా కొనసాగిస్తున్నదని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు త్వరలో అమలు చేస్తామని కూడా హామీ ఇచ్చారు. ఈరోజు జరిగిన భూమి పూజ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అన్నమయ్య జిల్లా రామాపురం మండలంలోని బిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన జాతీయ యువజనోత్సవాలు%-%2025 కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడాశాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని యువతకు సందేశం అందించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూభారతదేశం ప్రపంచంలోనే అత్యధిక యువజన శాతం కలిగిన దేశమని, యువతే 'వికసిత భారత్ 2047' దిశగా దేశాన్ని నడిపించే శక్తి అని పేర్కొన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ జాతీయ యువజనోత్సవాలు యువతలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, సృజనాత్మకతను పెంపొందించే వేదికగా నిలుస్తున్నాయని తెలిపారు. యువత అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రవాణా రంగంలో ఆధునికీకరణ, క్రీడా రంగంలో అంతర్జాతీయ ప్రమాణాల సదుపాయాల విస్తరణ, యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు వంటి పలు వినూత్న చర్యలు చేపట్టిందని చెప్పారు. స్టార్ట్-అప్స్, ఇన్నోవేషన్, క్రీడలు, వ్యవసాయ రంగయప్రతి రంగంలోనూ ఆంధ్రప్రదేశ్ యువత దేశానికి మార్గదర్శకులుగా ఎదుగుతున్నారని మంత్రివర్యులు గర్వంగా పేర్కొన్నారు. యువతే దేశ భవిష్యత్తు. మీ ఆలోచనలు, మీ కలలు, మీ కృషిభారత భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి కలిగివున్నాయి" అని మంత్రివర్యులు అన్నారు. యువత బలంగా ఉంటే దేశం బలంగా నిలుస్తుందని పేర్కొన్నారు. చివరిగా జాతీయ యువజనోత్సవాల్లో పాల్గొన్న అన్నమయ్య జిల్లా యువతీ యువకులకు మంత్రివర్యులు తన శుభాకాంక్షలు తెలియజేశారుమంగళవారం పట్టణంలోనే ప్రభుత్వ ఆసుపత్రి నందు డయాలసిస్ పేషెంట్లకు ఐదు నూతన బెడ్లు మరియు ఆసుపత్రిలోనే మహిళల కాన్పుల విభాగానికి నూతన పరికరాలను ప్రారంభించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలోనే ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రి నందు అన్ని రకాల సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. అలాగే ఆసుపత్రికి వచ్చే రోగులకు సరైన చికిత్స అందించాలని డాక్టర్లను కోరారు.. ఈ సందర్భంగా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులను మంత్రిగారు సన్మానించారు.. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక మంత్రి గారి క్యాంప్ కార్యాలయం నందు అన్నమయ్య జిల్లా ఎరికల సంఘం నూతన అధ్యక్షుడు కంప శేఖర్ నియోజకవర్గ టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డిమర్యాదపూర్వకంగా కలిసి పుష్పంగుచంతో సన్మానించారు.. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## దేవనకొండలో బీ.సీ బాలుర వసతి గృహా పునః ప్రారంభానికి తక్షణ చర్యలు తీసుకోండి

**ఉదయం న్యూస్ :దేవనకొండ నవంబర్ 18**



మండల కేంద్రంలో ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహాన్ని తక్షణమే పునః ప్రారంభించాలని, మండలంలో మోడల్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఏఐఎస్ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి కె. భాస్కర్ జిల్లా కలెక్టర్ ను కోరారు. మంగళవారం దేవనకొండకు వచ్చిన కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి గారిని కలిసి ఏఐఎస్ఎఫ్ మండల ప్రతినిధి బృందం వినతిపత్రాన్ని అందజేశారు. ఆమెతో వారు మాట్లాడుతూ....మండలం నిత్యం కరువు, కాటకాలకు నిలయంగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు. కరువు తో పాటు నిరక్షరాస్యత అధికంగా ఉందన్నారు. ఈ ప్రాంతంలో ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని,వెళ్లే సమయంలో వారి పిల్లల చదువులకై ప్రభుత్వ పాఠశాలల్లో వదిలి వెళ్లడం జరుగుతుందని, మండల కేంద్రానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి వ్యయప్రయాసలతో వందలాది మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, చదువుకునేందుకు పాఠశాలలు ఉన్నా, ఉండేందుకు వసతి గృహం కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో గత 40 సంవత్సరాలుగా డి.ఎన్.టి వసతి గృహం ఉండేదని,పక్కా గృహం లేదని, ఇతర కారణాలు చూపి,నిర్వహణ లోపంతో మూసివేయడం జరిగిందన్నారు. వసతి గృహం లేకపోవడంతో విద్యార్థులు టీసి లు తీసుకొని, ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్నారని, దీంతో అడ్మిషన్లు కూడా తగ్గిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా మండల కేంద్రంలో బాలికల వసతి గృహం లేకపోవడంతో కర్నూలు, ఆదోని,హైదరాబాద్ తదితర ప్రాంతాలకు వెళ్లి బాలికలు విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు. పలుమార్లు సమస్యలను అధికారులకు విన్నపించినా వాటిని గాలికొదిలేశారని తెలిపారు. దశల వారీ ఉద్యమాల్లో భాగంగా ప్రజాప్రతినిధులకు, అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ ఫలితం లేదని తెలిపారు. కావున తమరు తక్షణమే స్పందించి మండల కేంద్రంలో మూసివేసిన బీసీ బాలుర వసతి గృహాన్ని పునః ప్రారంభించి,బీసీ బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని, మండల కేంద్రంలో ప్రభుత్వ ఆదర్శ పాఠశాల ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు మనోజ్, రవి, నరేష్, విశ్వనాథ్, భూపతి, మధు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు గుత్తి ఎర్రగుడి గ్రామానికి ఎమ్మెల్యే శ్యాంబాబు రాక

**రైతులకు అన్నదాత సుఖీభవ చెక్కులను అందజేయనున్న ఎమ్మెల్యే.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని గల గుత్తి ఎర్రగుడి గ్రామానికి బుధవారం రోజున మధ్యాహ్నం 1 గంటకు పత్తికొండ శాసనసభ్యులు కే. ఈ శ్యాంబాబు హాజరవుతున్నట్లు తుగ్గలి మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలియజేశారు. ఈ సందర్భంగా మంగళ వారం రోజు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుగ్గలి మండల వ్యాప్తంగా 13,221 మంది రైతులకు గాను అన్నదాత సుఖీభవ పథకం ద్వారా మంజురైన 9 కోట్ల 42 లక్షల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే రైతులకు అందజేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. కావున ఈ అన్నదాత సుఖీభవ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మండల పరిధిలోని గల రైతులు,ప్రజా ప్రతినిధులు,అధికారులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలియజేశారు. అదేవిధంగా అన్ని రైతు సేవ కేంద్రాల యందు అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి ప్రత్యక్ష ప్రసారం కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమానికి రైతులందరూ హాజరుకావాలని మండల వ్యవసాధికారి సురేష్ బాబు తెలియజేశారు.



# నగరవాసులకు అలర్ట్..

హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్ నగర వాసులకు అలర్ట్. నగర పరిధిలో మీటర్ లేని నల్లా కనెక్షన్లపై హైదరాబాద్ జల మండలి (వాటర్ బోర్డు) కఠిన చర్యలకు సిద్ధమైంది. ఉచిత తాగునీటి పథకం కారణంగా తగ్గిన ఆదాయాన్ని తిరిగి పెంచుకోవడానికి, ఇప్పుడు అన్ని నల్లా కనెక్షన్లకు మీటర్లను తప్పనిసరి చేయాలని బోర్డు నిర్ణయించింది. ఈ సంస్కరణల ద్వారా నీటి వినియోగాన్ని పారదర్శకంగా పర్యవేక్షించవచ్చని అధికారులు భావిస్తున్నారు.

హైదరాబాద్‌లో ఉచిత తాగునీటి పథకం కింద అర్హత ఉన్న ప్రతి కనెక్షన్‌కు నెలకు 20,000 లీటర్ల నీటిని ఉచితంగా అందిస్తున్నారు. నగరంలో ఉన్న మొత్తం 9.73 లక్షల నల్లా కనెక్షన్లలో కేవలం 4.70 లక్షల కనెక్షన్లు (44%) మాత్రమే ఈ పథకంలో చేరాయి. మీటర్లు ఉన్న వినియోగదారులు 20 వేల లీటర్ల వరకు జీరో బిల్లు చెల్లిస్తుండగా.. అంతకు మించి వినియోగిస్తే అదనపు నీటికి బిల్లు చెల్లిస్తున్నారు.

అయితే, గ్రేటర్ హైదరాబాద్‌లో 5 లక్షల కనెక్షన్లకుపైగా మీటర్లు లేవు. ఈ కనెక్షన్లలో నీటి వినియోగంపై సరైన లెక్కలు లేకపోవడంతో జల మండలికి భారీగా ఆదాయం నష్టం జరుగుతోంది. మురికివాడల్లోని పేద కుటుంబాలకు మీటర్లు లేకపోయినా ఉచిత పథకాన్ని వర్తింపజేస్తున్నప్పటికీ, ఇతర ప్రాంతాల్లోని భవనాల్లోనివారు మీటర్లు లేకుండానే ఇష్టానుసారం నీటిని వాడుకుంటున్నారు. వీరు నల్లా పైపు సైజు ఆధారంగానే బిల్లులు చెల్లిస్తుండడంతో, వాస్తవ వినియోగానికి, బిల్లులకు మధ్య పొంతన ఉండడం లేదు. దీని వల్ల బోర్డుకు రావాల్సిన ఆదాయం రావడం లేదు.

ఉచిత తాగునీటి పథకం ప్రారంభం తర్వాత జల మండలికి నెలకు దాదాపు రూ. 30 కోట్ల ఆదాయం తగ్గింది. ప్రభుత్వం ఈ పథకానికి ప్రతీ ఏటా రూ. 300 కోట్లు కేటాయిస్తున్నప్పటికీ నిధులు మాత్రం రూ. 200 కోట్లకు మించి విడుదల చేయడం లేదు. ఈ నేపథ్యంలో జల మండలి తమ ఆదాయాన్ని పెంచుకోవడానికి పలు సంస్కరణలను చేపడుతోంది. ఇందులో భాగంగా, మీటర్లు లేని వినియోగదారులు మీటర్లను ఏర్పాటు చేసుకోవడానికి కొంత గడువు ఇవ్వాలని బోర్డు నిర్ణయించింది.

ఈ గడువులోగా మీటర్లను ఏర్పాటు చేసుకోని వారికి సాధారణ ఛార్జీలకు అదనంగా జరిమానా విధించేందుకు అధికారులు ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ చర్యల ద్వారా అన్ని కనెక్షన్లకు మీటర్లను తప్పనిసరి చేసి, నీటి వినియోగాన్ని నియంత్రించవచ్చని తద్వారా జల మండలి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచవచ్చని భావిస్తున్నారు. ఈ నిర్ణయం వల్ల నీటి వృథా కూడా తగ్గే అవకాశం ఉంది.

# పత్తి కొనుగోళ్లపై ప్రతిష్టంభన

**ఎనుమాముల మార్కెట్‌లో నిలిచిన కొనుగోళ్లు**

**సిసిఐ తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నేతలు**

**కేంద్ర,రాష్ట్రాలది మొద్దు నిద్ర అంటూ కెటిఆర్ విమర్శలు**

వరంగల్: వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో పత్తి కొనుగోళ్లపై తీవ్ర గందరగోళం నెలకొంది. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐ తీరుపై రైతులు, జిన్నింగ్ మిల్లర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీసీఐ కొత్త కొర్రీలతో ఇబ్బందులు పడుతున్నామని రైతులు, వ్యాపారులు తెలిపారు. ఈ క్రమంలో నేటి నుంచి జిన్నింగ్ మిల్లుల బంద్‌కు వ్యాపారులు పిలుపునిచ్చారు. బంద్ పిలుపు నేపథ్యంలో రైతులు పత్తిని మార్కెట్‌కు తీసుకురాని పరిస్థితి. దీంతో ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ బోసిపోయింది. పత్తి కొనుగోళ్లపై ఉమ్మడి వరంగల్ జిల్లా రైతుల్లో ఆందోళన నెలకొంది. తీసిన పత్తిని అమ్ముకోలేక అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. పత్తి రైతుల బాధలపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు స్పందిస్తూ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతుంటే ఉమ్మడి జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు ఏం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రశ్నించారు. మద్దతు ధర రాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులు ఇబ్బందులు పడుతుంటే... మంత్రులు, ఎమ్మెల్యేలు జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ఉన్నారని ఫైర్ అయ్యారు. రైతులకు మద్దతు ధర కోసం బీఆర్ఎస్ నిరసనకు దిగుతుందని వెల్లడించారు. కాంగ్రెస్ నేతలు బ్లాక్ మెయిల్ చేసి జూబ్లీహిల్స్ ఎన్నికల్లో గెలుపొందారని.. నీళ్లు బంద్ చేస్తాం, పెన్షన్లు బంద్ పెడతామని బెదిరించారని మరో బీఆర్ఎస్ నేత రాజయ్య ఆరోపించారు. ఈ ప్రభుత్వానికి రైతుల ఉసురు తగులుతుందని వ్యాఖ్యలు చేశారు. పత్తి రైతులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారని అన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు పెన్షన్ రాక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దొంగే దొంగా అన్నట్టుగా రేవంత్ పాలన ఉందనిమండిపడ్డారు. పత్తి కొనుగోళ్లపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టించి పత్తిని పండించిన తెలంగాణ రైతన్నలు, నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల మార్కెట్ యార్డుల్లో పడిగాపులు పడుతున్నారని చెప్పారు. కళ్ల ముందే పండించిన పత్తి ఈ చలికాలపు తేమకు పాడవుతోంటే ఆదుకోవాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలేమో మొద్దు నిద్ర నటిస్తున్నాయని మండిపడ్డారు. నెల రోజుల్లో 28 లక్షల టన్నుల కొనుగోలు లక్ష్యం కాగా కేవలం 1.12 లక్షల టన్నుల పత్తి కొనుగోలు చేశారంటేనే రాష్ట్రంలో నెలకొన్న పత్తి కొనుగోళ్ళ సంక్షోభానికి అద్దం పడుతోందని ధ్వజమెత్తారు. తేమశాతం, కపాస్ మొబైల్ యాప్ రిజిస్ట్రేషన్, మిల్లుల గ్రేడింగ్ అంటూ కుంటి సాకులతో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పత్తి కొనుగోలు నిరాకరిస్తుంటే, దానికి జిన్నింగ్ మిల్లుల అవినీతి తోడై రైతన్న నడ్డి విరుస్తున్నాయని చెప్పారు. మద్దతు ధర దొరకక, మధ్య దళారులకు తెగనమ్ముకుని రైతులు నష్టాల పాలవుతున్నారని తెలిపారు. రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు, కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు వెంటనే పత్తి కొనుగోలుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు

# తెలంగాణలో రైతులకు తీపి కబురు..



తెలంగాణ: పంట సాగు చేసే రైతులకు యూరియా ఎరువుల కొరత పెద్ద సమస్యగా మారింది. పంటల పెరుగుదల, దిగుబడుల పెరుగుదలకు అవసరమైన ప్రధాన ఎరువుగా యూరియా ఉపయోగిస్తారు. అయితే సరఫరాలో అంతరాయం కలిగిన ప్రతిసారీ రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల వరుస వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన సందర్భంలో రైతులు మరింత ఇబ్బందులు పడుతున్నారు. పంటలు రక్షించుకోవాలంటే సమయానికి యూరియా అందుబాటులో ఉండాలి.

కానీ గిడ్డంగుల్లో సరఫరా తక్కువగా ఉండటంతో ఈ సారి రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇలా.. యూరియా అందుబాటులో లేక పంటల సాగులో సమస్యలు ఎదుర్కొంటున్న రైతులకు ప్రభుత్వం సకాలంలో సహాయం అందించేందుకు ముందుకొచ్చింది. ఇప్పటికే రాష్ట్రానికి 9 వేల టన్నుల యూరియా చేరగా.. రాత్రి 5 వేల టన్నుల సరఫరా జరగనుంది. అదేవిధంగా వచ్చే వారం రోజుల్లో మొత్తం 27,470 టన్నుల యూరియా రాబోతుందని వ్యవసాయశాఖ అధికారులు



వెల్లడించారు.

వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ సరఫరా ప్రక్రియను పర్యవేక్షిస్తూ.. ఎరువుల పంపిణీని సక్రమంగా నిర్వహించాలని జిల్లా స్థాయి అధికారులకు సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా వరదల కారణంగా నష్టపోయిన రైతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన ఆదేశించారు. వరదల వల్ల పంటలు దెబ్బతిన్న ప్రాంతాల్లో 5 రోజుల్లోగా పూర్తి స్థాయి సర్వే చేసి.. నష్టపోయిన రైతులకు సహాయ చర్యలు చేపట్టేలా సంబంధిత శాఖలను ఆదేశించారు. నష్టపోయిన రైతులకు ఎకరాలకు రూ.10 వేల చొప్పున ఇచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా పలు జిల్లాల్లో పంటలు ముంపుకు గురై రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. అటువంటి పరిస్థితుల్లో యూరియా సరఫరా పెరగడం రైతులకు ఊరట కలిగించే అంశంగా చెప్పుకోవచ్చు. సరఫరా అయిన యూరియాను ప్రభుత్వ గిడ్డంగుల ద్వారా సకాలంలో అందుబాటులోకి తేవాలని.. ఎక్కడా నిల్వలు లేకుండా చూడాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి.

యూరియా సరఫరా సక్రమంగా జరిగితే రాబోయే సాగులో పెద్ద సమస్యలు రాకుండా ఉంటాయి. రైతులు పంటల పెరుగుదలకు అవసరమైన ఎరువులను పొందగలిగితే.. దిగుబడులు కూడా పెరిగే అవకాశం ఉంది. రైతుల సమస్యలను ప్రభుత్వం సమయానికి గుర్తించి చర్యలు తీసుకోవడం పట్ల రైతు సంఘాలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. ఎలాంటి ఆలస్యం లేకుండా రైతులకు ఎరువులను సరఫరా చేయాలని కోరుతున్నారు.

# కొత్తగా మరో మెడికల్ కాలేజీ..

తెలంగాణ: కొత్తగా మరో మెడికల్ కాలేజీ అందుబాటులోకి వచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన కొడంగల్ మండల కేంద్రంలో కొత్త మెడికల్ కాలేజీ మంజూరైంది. నేషనల్ మెడికల్ కమిషన్ ఈ కాలేజీకి 50 ఎంబీబీఎస్ సీట్లతో అనుమతిస్తూ ఇవాళ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఈ ఏడాది నుంచే కొడంగల్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. తెలంగాణ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హర్షం వ్యక్తం చేస్తూ.. ఆరోగ్య శాఖ కార్యదర్శిని, మెడికల్ ఎడ్యుకేషన్ అధికారులను అభినందించారు.



కొడంగల్ మెడికల్ కాలేజీతో కలిపి తెలంగాణలో ప్రభుత్వ వైద్య కళాశాలల సంఖ్య 34కు చేరింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం మెడికల్ కళాశాల్లో సీట్ల సంఖ్యను పరిగణనలోకి తీసుకుంటే... ప్రభుత్వ, ప్రైవేట్ కాలేజీల్లో ప్రస్తుతం 8,340 కంటే ఎక్కువ ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో అందుబాటులో ఉన్న సీట్లు 4,100 కంటే ఎక్కువగా ఉన్నాయి. ఇక వైద్య విద్యలో స్థానికతపై సుప్రీంకోర్టు జీవో 33ని సమర్థించింది. దీంతో ప్రభుత్వ, ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల కౌన్సెలింగ్‌కు ఉన్న అడ్డంకులు తొలగిపోయాయి. ఈ తీర్పు తర్వాత వైద్య విద్యా మండలి ఒకట్రెండు రోజుల్లోనే మొదటి విడత కౌన్సెలింగ్ ప్రక్రియను ప్రారంభించనుంది.

ఈ నిర్ణయంతో ఎంబీబీఎస్, బీడీఎస్ ప్రవేశాల కౌన్సెలింగ్‌కు ఎదురైన అడ్డంకులు తొలగిపోయాయి. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం కీలక తీర్పు వెలువరించింది. స్థానిక కోటా 85 శాతం కింద ప్రవేశం పొందాలనుకునే విద్యార్థులు ఇంటర్ వరకు వరుసగా నాలుగు సంవత్సరాలు తెలంగాణలో చదివి ఉండాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిబంధన సరైనదేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. శాశ్వత నివాసం ఉన్నవారు వరుసగా నాలుగేళ్లు రాష్ట్రంలో చదవాల్సిన అవసరం లేదని గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టేసింది. ఉద్యోగరీత్యా ఇతర రాష్ట్రాలకు బదిలీ అయిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వరంగ సంస్థల అధికారులు, అఖిల భారత సర్వీసు అధికారులు, కేంద్ర సాయుధ బలగాల ఉద్యోగుల పిల్లలకు ఈ నిబంధన నుంచి మినహాయింపు ఇచ్చింది. ఈ మేరకు కొత్త జీవో జారీ చేయాలని ప్రభుత్వానికి సూచించింది. గతంలో కోర్టు ఉత్తర్వుల మేరకు ప్రవేశాలు పొందిన విద్యార్థుల అర్హతకు సుప్రీంకోర్టు రక్షణ కల్పించింది. వారి ప్రవేశాలను మార్చవద్దని ఆదేశించింది.

సుప్రీంకోర్టు తీర్పుతో వైద్య విద్య కోర్సుల కౌన్సెలింగ్ ప్రక్రియకు లైన్ క్లియర్ అయ్యింది. కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం త్వరలో కౌన్సెలింగ్ ప్రక్రియను చేపట్టనుంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా మినహాయింపు పొందిన ఉద్యోగుల పిల్లల కోసం జీవో 33కు సవరణలు చేస్తూ కొత్త జీవో తీసుకురానుంది. ఈ నెల 10 నాటికి మొదటి విడత కౌన్సెలింగ్ ప్రారంభం అయ్యే అవకాశం ఉంది.

# ప్రియుడి మోజులో భర్తను, కూతురిని కడతేర్చిన మహిళ..

జయశంకర్ భూపాలపల్లి: జిల్లాలో ఒక భయంకరమైన ఘటన వెలుగులోకి వచ్చింది. వివాహేతర సంబంధం కోసం ఒక మహిళ కన్న కూతురి, కట్టుకున్న భర్తను దారుణంగా హత్య చేసింది. అంతేకాదు తన నేరాన్ని కప్పిపుచ్చు కోవడానికి నరబలి డ్రామా ఆడి పోలీసులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసింది. అనంతరం అనుమానాస్పద ప్రవర్తనతో పోలీసులకు చిక్కింది.

జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం వడితల గ్రామంలో దారుణం వెలుగులోకి వచ్చింది. వివాహేతర సంబంధం కోసం ఒక మహిళ తన భర్తను, 22 ఏళ్ల కూతురిని దారుణంగా హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఆమె తన నేరాన్ని కప్పిపుచ్చుకోవడానికి సినీ ఫక్కీలో నరబలి డ్రామా కూడా ఆడినట్లు పోలీసులు తెలిపారు.

వడితల గ్రామానికి చెందిన కవిత భర్త పక్షవాతంతో బాధపడుతున్నాడు. ఇదే సమయంలో కవిత అదే గ్రామానికి చెందిన ఒక యువకుడితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఈ విషయం తన భర్తకు తెలిసిపోతుందని భయపడిన కవిత.. ప్రియుడితో కలిసి జూన్ 25న భర్తను చంపింది. అనంతరం గుండెపోటుతో అతడు చనిపోయినట్లు నమ్మించి అంత్యక్రియలు కూడా పూర్తి చేసింది. కొంతకాలం తర్వాత తన వివాహేతర సంబంధం గురించి కూతురు వర్షిణి (22)కి కూడా తెలుస్తుందని అనుమానించిన కవిత.. ఆమెను కూడా అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించుకుంది. ప్రియుడి తో కలిసి వర్షిణిని చంపి ఆమె మృతదేహాన్ని భూపాలపల్లి-కాటారం హైవే పక్కన అడవిలో పడేసింది. నరబలిగా చిత్రీకరించే ప్రయత్నం

పోలీసులను తప్పుదోవ పట్టించడానికి కవిత ఒక పథకం వేసింది. కూతురి మృతదేహాన్ని పడేసిన చోట చుట్టూ నిమ్మకాయలు, పసుపు, కుంకుమ చల్లి, మృతదేహం పక్కన వర్షిణి ఆధార్ కార్డు పెట్టింది. ఇది క్షుద్రపూజలు చేసి నరబలి ఇచ్చినట్లుగా కనిపించేలా చేసింది. సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులకు కవిత తీరుపై అనుమానం కలిగింది. ఆమెను అదుపులోకి తీసుకుని విచారించగా.. దారుణమైన నిజాలు బయటపడ్డాయి.

విచారణలో కవిత రెండు నెలల క్రితం ప్రియుడితో కలిసి భర్తను, ఇప్పుడు కూతురిని హత్య చేసినట్లు ఒప్పుకుంది. అంతేకాకుండా ఆమె మరో హత్యకు కూడా ప్లాన్ చేస్తున్నట్లు తేలింది. ఈ హత్యల వెనుక కవితకు ప్రియుడిపై మోజు, ఆస్తిపై ఉన్న ఆశ కూడా ఒక కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. పోలీసులు కవితను, ఆమె ప్రియుడిని అరెస్ట్ చేసి కటకటాల వెనక్కి పంపారు. ఈ దారుణ ఘటన స్థానికులను తీవ్ర భయాందోళనకు గురిచేసింది. ఇలాంటి నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# హరీష్‌పై సంచలన ఆరోపణలు..



తెలంగాణ: బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ అయిన ఎమ్మెల్సీ కవిత తొలిసారిగా స్పందించారు. జాగృతి ఆఫీసులో మీడియా సమావేశం నిర్వహించిన ఆమె.. తనపై కుట్రలు జరుగుతున్నాయన్నారు. హరీష్ రావు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇద్దరూ కలిసి కుట్రలకు తెరలేపారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే.. హరీష్, రేవంత్ రెడ్డి ఇద్దరూ కలిసి ఒకే విమానంలో ప్రయాణం చేశారని ఆరోజే తనపై కుట్రకు తెరలేపారన్నారు. ' నాపై అక్రమ కేసులు పెట్టి తీహార్ జైలు నుంచి వచ్చిన తర్వాత ప్రజాక్షేత్రంలో పని చేశా. హాస్టల్స్, గురుకులాల్లో జరిగుతున్న అక్రమాలపై మాట్లాడా. బీసీల కోసం, మహిళలకు రూ.2500 ఇవ్వాలని ఉద్యమం చేశా. తెలంగాణ తల్లి స్వరూపం మారిస్తే నిరసన తెలిపా. తెలంగాణ ప్రాజెక్టులపై రౌండ్ టేబుల్ పెట్టా. భద్రాచలం గ్రామాలపై పోరాడి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చా. సీఎం సొంత జిల్లాల్లోనూ కార్యక్రమాలు చేపట్టా. గులాబీ కండువా కప్పుకొని.. బీఆర్ఎస్ కార్యకర్తలతో మాట్లాడి 47 నియోజకవర్గాల్లో పర్యటించా. ఇవన్నీ పార్టీ వ్యతిరేక కార్యకలపాలు ఎలా అవుతాయి. పార్టీ పెద్దలు వీటిపై పునరాలించుకోవాలి. బీసీల కోసం మాట్లాడితే వ్యతిరేకత ఎలా అవుతుంది.

నాపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కత్తి కట్టుకొని కొందరు నాపై దుష్ప్రచారం. సామాజిక తెలంగాణ కోసం మాట్లాడితే అందులో తప్పేముంది. నా తండ్రి చిటికిన వేలు పట్టుకొని ఉద్యమాలు చేశా. ఆయన నుంచే సామాజిక తెలంగాణ స్ఫూర్తిని పొందా. నేను నిన్న చెప్పిన ఇద్దరు పని కట్టుకొని నాపై దుష్ప్రచారం చేశారు. హరీష్, సంతోష్ ఇంట్లో బంగారం ఉంటే బంగారు తెలంగాణ అయిపోతదా. దానికి ఇష్టం వచ్చినట్లు స్టోరీలు ఇస్తే సరిపోతుందా..? రామన్నను గడ్డం పట్టుకొని అడుగుతున్నా.. నాపై కుట్రలు జరుగుతుంటే కనీసం ఫోన్ చేసి అడగరా..? 103 రోజులవుతుంది. ఒక్క మాట మాట్లాడిరా..? ఏం జరిగినా నేను కేసీఆర్ గారికి, రామన్నకు హానీ జరనివ్వను.

నాపై జరిగిన కుట్రలు రామన్నపై కూడా జరిగే ఛాన్స్ ఉంది. రేపు ఇదే ప్రమాదం రామన్నకు కూడా పొంచి ఉంది. హరీష్ రావు బీజేపీతో కూడా టచ్‌లో ఉన్నారు. డబ్బు సంపాదించాలని, వ్యక్తిగత ప్రయోజనాల కోసం నన్ను పార్టీ నుంచి బయటకు పంపారు. రేవంత్, హరీష్ కుమ్మక్కై నాపై కుట్రలు చేశారు. తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు సైట్ మార్చినప్పుడు మంత్రి హరీష్‌రావే కదా?. ఎస్సీ, ఎస్టీ, బీసీ హస్టళ్లకు హరీష్ డెయిరీ నుంచి పాల పంపిణీ జరిగింది. అందులో అవినీతి జరిగితే రేవంత్ సర్కార్ స్పందించలేదు. ఆతర్వాత హరీష్ ట్రబుల్ షూటర్ కాదు.. బబుల్ షూటర్. ట్రబుల్ క్రియేట్ చేసి దీన్ని సాల్వ్ చేసినట్టు చెప్పుకుంటారు. మీడియా మేనేజ్‌మెంట్‌లో హరీష్ సూపర్. తెలంగాణ ఉద్యమం మొదటి నుంచి డే-1 నుంచి హరీష్ రావు లేరు. ఎమ్మెల్యే పదవికి, డిప్యూటీ స్పీకర్ పదవికి కేసీఆర్ రాజీనామా చేస్తుంటే హరీష్‌రావు వద్దన్నారు. నిజామాబాద్‌లో నా ఓటమిలో కూడా కుట్రలు చేశారు. కామారెడ్డిలో కేసీఆర్‌ను కూడా ఓడించే ప్రయత్నం చేశారు. ఇందులో సంతోష్ రావు హస్తం కూడా ఉంది. ' అని కవిత సంచలన ఆరోపణలు చేశారు.


స్పీకర్ ఫార్మాట్‌లో తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. దాంతో పాటుగా బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు కవిత వెల్లడించారు.

# ఇందిరమ్మ ఇళ్లకు తక్కువ ధరకే సిమెంటు, స్టీలు

తెలంగాణ: తమ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సహకరించాలని సిమెంట్, స్టీలు పరిశ్రమలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు. ఈ పథకాన్ని విజయవంతం చేయడంలో పరిశ్రమల పాత్ర కీలకమని ఆయన వెల్లడించారు. మంగళవారం సెక్రటేరియట్‌లో పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావులతో కలిసి సిమెంట్, స్టీలు పరిశ్రమల యజమానులు, ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ పథకానికి అవసరమైన నిర్మాణ సామగ్రిని తక్కువ ధరలకు, నాణ్యతలో రాజీ పడకుండా అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పేదలందరికీ గృహ వసతి కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం రూ. 22, 500 కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుందని ఈ భారీ ప్రాజెక్టు ఇప్పటికే ప్రారంభమైందని భట్టి విక్రమార్క తెలిపారు. ఈ పథకం ద్వారా ఇళ్లు లేని పేదలకు సొంత ఇల్లు సమకూరుతుందని.. ఇది వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందని చెప్పారు. మానవీయ కోణాన్ని దృష్టిలో ఉంచుకొని పరిశ్రమలు తమ వంతు సహకారం అందించాలని డిప్యూటీ సీఎం భట్టి కోరారు.మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం దేశంలోని అన్ని ప్రధాన సిమెంట్, స్టీలు కంపెనీల నుంచి నిర్మాణ సామగ్రిని సమీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన సామగ్రి ధరలను పరిశీలించడానికి ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు వంటి ఇతర రాష్ట్రాలలో ప్రభుత్వ గృహ నిర్మాణ పథకాలకు సిమెంట్ కంపెనీలు అందిస్తున్న ధరలపై మంత్రులు సమీక్షించారు. 4.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి సుమారు 50 లక్షల టన్నుల సిమెంట్, 2.75 లక్షల టన్నుల స్టీలు అవసరం అవుతుందని అంచనా వేశారు. ఈ భారీ పరిమాణంలో సామగ్రి అవసరం కావడంతో, పరిశ్రమల సహకారం అనివార్యమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా.. ఇందిరమ్మ ఇళ్ల పథకం వంటి ఒక చారిత్రక ప్రాజెక్టులో భాగమయ్యే అవకాశం లభించడం తమకు అదృష్టంగా భావిస్తున్నామని సిమెంట్, స్టీలు కంపెనీల ప్రతినిధులు తెలిపారు. త్వరలో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో మరో సమావేశం నిర్వహించి, ధరలపై తుది నిర్ణయం తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు. ఈ భాగస్వామ్యం విజయవంత మైతే ఇందిరమ్మ ఇళ్ల పథకం సకాలంలో, నాణ్యతతో పూర్తయ్యే అవకాశం ఉంది.

# ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్‌న్యూస్..

తెలంగాణ: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రేవంత్ సర్కార్ తీపి కబురు అందించింది. ఆరోగ్య కార్డుల సమస్యకు సానుకూలంగా స్పందించింది. ఉద్యోగుల ఆరోగ్య కార్డులు , ఇతర పెండింగ్ సమస్యలపై మంత్రివర్గ ఉపసంఘం ఉద్యోగ సంఘాలతో సమావేశమై చర్చలు జరిపింది. ఉద్యోగులు చాలా కాలంగా ఎదురుచూస్తున్న నగదు రహిత ఆరోగ్య చికిత్స (క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్) కోసం ఆరోగ్య కార్డులను మంజూరు చేయడానికి ప్రభుత్వం అంగీకరించింది. మంగళవారం సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో మంత్రులు శ్రీధర్



బాబు, ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, ఇతర అధికారులతో కలిసి టీజీఈజాక్ ప్రతినిధులు మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాస రావు నేతృత్వంలో సుమారు 40 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రభుత్వం తరఫున ఒక అనధికారిక నోట్‌ను కూడా విడుదల చేశారు. ఉద్యోగులకు నగదు రహిత చికిత్స అందించేందు కు ఆరోగ్య కార్డుల మంజూరుకు ప్రభుత్వం హామీ ఇచ్చింది. దీనికి సంబంధించి విధివిధానాలను రూపొందించడానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు నేతృత్వంలోని అధికారుల కమిటీ ఈ నెల 8న సమావేశమై త్వరలో ఉత్తర్వులు జారీ చేయనుంది. ఉద్యోగుల పెండింగ్ బిల్లుల చెల్లింపు కోసం నెలకు రూ.700 కోట్ల నుంచి రూ.750 కోట్లు విడుదల చేయడానికి ప్రభుత్వం అంగీకరిం చింది. ఆర్థిక పరిస్థితి మెరుగుపడితే అంతకంటే ఎక్కువ నిధులు కేటాయించి బిల్లులను క్లియర్ చేస్తామని హామీ ఇచ్చింది. విజిలెన్స్, ఏసీబీ కేసుల కారణంగా రెండేళ్లకు పైగా సస్పెన్షన్‌లో ఉన్న ఉద్యోగులకు పోస్టింగ్స్ ఇవ్వనున్నట్లు ప్రభుత్వం హామీ ఇచ్చింది.

# కంప్యూటర్ జాబ్ చేస్తున్నారా.. ఈ వర్కౌట్స్ చేయాల్సిందే..

నేటి కాలంలో చాలా మంది కంప్యూటర్స్ జాబ్స్ చేస్తున్నారు. అలాంటివారికి ఎక్కువగా వెన్నునొప్పి, మెడనొప్పి వస్తుంటాయి. దీని నుంచి రిలాక్స్ అవ్వాలంటే కొన్ని స్ట్రెచింగ్ వర్కౌట్స్ చేయాలి. అవేంటో చూద్దాం. చాలా మంది ఎక్కువసేపు కూర్చొని పని చేయడం వల్ల మెడ, వీపు నొప్పి వస్తుంది. అలా వచ్చినా కూడా కచ్చితంగా వర్క్ చేయాలి. అలాంటప్పుడు కొన్ని వర్కౌట్స్, స్ట్రెచెస్ చేయడం వల్ల సమస్య తగ్గుతుంది. రెగ్యులర్‌గా చేస్తే వారికి నొప్పులు తగ్గుతాయి. మరి అలాంటి స్ట్రెచెస్ ఏంటో తెలుసుకోండి.

క్వాడ్ స్ట్రెచ్.. ఎక్కువ సేపు కూర్చోవడం వల్ల వచ్చే సమస్యల్ని ఇది దూరం చేస్తుంది. ఎలా చేయాలంటే మీ పాదాలను ఒకేదగ్గర పెట్టి నిలబడాలి. మీ ఎడమ కాలుని వెనక్కి వంచి ఎడమ చేతితో పాదాన్ని పట్టుకోండి. చేతులతో కాలుని చాచండి. ఇలానే కాసేపు ఉండి తిరిగి వేరే వైపు కూడా ఇలానే చేయండి.







ఫార్వర్డ్ స్ట్రెచ్.. ఎక్కువసేపు కూర్చునే వారు ఈ స్ట్రెచింగ్ చేయొచ్చు. దీనికోసం చేతులని వెనుకభాగంలో ఉంచి శరీరాన్ని ముందుకు చాచండి. నెమ్మదిగా ముందుకు వంగండి. చేతులు కూడా పైకి పెట్టండి. ఇది మంచి స్ట్రెచింగ్ వర్కౌట్. ఇది బ్యాక్ ట్విస్ట్ నొప్పిని తగ్గించడమే కాకుండా నడుముని టోన్ చేసేందుకు కూడా సాయపడుతుంది. బ్యాక్ ట్విస్ట్‌లు నడుము కొవ్వుని తగ్గిస్తాయి.


ముందుగా నేలపై నిలబడాలి. చేతులని రిలాక్స్ మోడ్‌లో పెట్టండి. మీ అప్పర్ బాడీని ఓ వైపు నుండి మరో వైపుకి తీసుకురండి. వీలైనంత వరకూ ట్విస్ట్ చేయండి. మరోవైపు కూడా ఇలానే చేయండి. దీని వల్ల వెన్నునొప్పి తగ్గి పనిచేయడానికి శక్తిని అందిస్తాయి.

స్ట్రెచ్ క్యాట్ పోజ్.. ఇది మీరు హాయిగా కూర్చునే చేయొచ్చు. దీని వల్ల కండరాల ఒత్తిడి తగ్గుతుంది. వెన్నునొప్పి తగ్గుతుంది. ఇది చేయడానికి ముందుగా మీ కాళ్ళని వెనక్కి మడిచి కూర్చోవాలి. చేతులని నిటారుగా, మోకాళ్ళని వంచి నేలపై నిలబడండి. మీ బ్యాక్‌నికి పైకి లేపి తలని క్రిందికి వంచండి. చేతులని వీలైనంత వరకూ క్రిందకి చాచండి. దీని వల్ల చాలా రిలాక్స్‌గా ఉంటారు.

సైడ్ స్ట్రెచింగ్.. సైడ్ స్ట్రెచెస్ అనేది బెస్ట్ స్ట్రెచెస్. దీని వల్ల ఇన్‌స్టంట్ రిలీఫ్ ఉంటుంది. ఎక్కువసేపు కూర్చునే వారు దీనిని కచ్చితంగా చేయాలి. ఇది చేయడానికి ముందుగా నిలబడాలి. చేతులని పైకి లేపి కలిపి పట్టుకుండి. ఎడమవైపుకి వంగి, వీలైనంతత వరకూ సాగదీయండి. మళ్ళీ స్టార్టింగ్ పాయింట్‌కి వచ్చి కుడివైపుకి కూడా ఇలానే చేయండి.

ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఇవి పాటించడం వల్ల ఫలితాలు అనేవి వ్యక్తిగతం మాత్రమే. వీటిని పాటించే ముందు డైటీషియన్‌ని సంప్రదించడమే











# పిల్లలు హెూంవర్క్ చేయడానికి మారం చేస్తున్నారా..?

పిల్లలు హెూంవర్క్ చేయడానికి మారం చేస్తున్నారా..? పిల్లలు ఆడుకోవడానికి, ఫోన్‌లో వీడియోలో చూడటానికి, వీడియో గేమ్‌లు అడానికి చూపినంత ఇంట్రెస్ట్ చదువుకోవడానికి, హెూంవర్క్ చేయడానికి చూపించరు. కొంతమంది పిల్లలు.. స్కూల్ నుంచి ఇంటికి రాగానే.. హెూంవర్క్ పూర్తి చేసేస్తుంటారు. అయితే, కొందరు పిల్లలు మాత్రం హెూంవర్క్ పూర్తి చేయడానికి ఇష్టపడరు. వీళ్లతో హెూంవర్క్ చేయించడానికి.. తల్లిదండ్రులు నానా తంటాలు పడుతుంటారు. పిల్లల చదువులో హెూంవర్క్ కీలకమైన అంశం. ఇది క్లాస్ రూమ్ అభ్యాసాన్ని బలోపేతం చేస్తుంది, అధ్యయన నైపుణ్యాలను అభివృద్ధి చేస్తుంది, బాధ్యత, టైమ్ మేనేజ్‌మెంట్ అలవాటు అవుతుంది. మీ చిన్నారి హెూంవర్క్ చేయడానికి మారం చేస్తుంటే.. కొన్ని టిప్స్ మీ చాలా హెల్ప్ అవుతాయి. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.

చదువుకోవడానికి వాతావరణాన్ని సృష్టించండి.. మీ పిల్లలను చదువుకోవడానికి, హెూంవర్క్ పూర్తి చేయడానికి.. అనువైన ప్రదేశాన్ని సృష్టించండి. మీ పిల్లలకు అవసరమైన పెన్నులు, బుక్స్, పేపర్స్, రిఫరెన్స్ మెటీరియల్స్ వంటి అవసరమైన వస్తువులను వారికి అందుబాటులో ఉంచండి. మంచి వాతావరణం వారి ఏకాగ్రత, ఉత్పాదకతను ప్రోత్సహిస్తుంది.

కొట్టొద్దు.. కొందరు పేరెంట్స్.. పిల్లలు హెూంవర్క్ చేయడానికి మారం చేస్తుంటే.. తిడుతుంటారు, కొందరైతే ఏకంగా కొట్టేస్తారు కూడా. ఇలా చేస్తే.. మీ చిన్నారి మొడిగా తయారవుతుంది. పిల్లలను తిట్టి, కొట్టి హెూం వర్క్ చేయించడం ఆపండి. వాళ్లతో ఫ్రెండ్లీగా మాట్లాడి హెూంవర్క్ పూర్తి చేయండి.

రొటీన్ సెట్ చేయండి.. చాలామంది పిల్లలు హెూం వర్క్ పేరు తీయగానే.. ఆడుకున్న తరవాత చేస్తాం, తిన్నాక చేస్తాం, ఉదయం నిద్ర లేచిన తరవాత చేస్తాం.. అంటూ రకరకాల సాకులు చెబుతుంటారు. హెూంవర్క్‌ను పోస్ట్‌పోన్ చేయకుండా.. రోజూ ఒకే రొటీన్ ఫాలో అయ్యేలా టైమ్ షెడ్యూల్ సెట్ చేయండి. కొందరు స్కూల్ నుంచి రాగానే హెూంవర్క్ చేయడానికి ఇష్టపడుతుంటారు, కొందరు ఆడుకున్న తర్వాత హెూంవర్క్ చేయాలనుకుంటారు. మీ పిల్లలకు నచ్చిన సమయంలో హెూంవర్క్ టైమ్ పెట్టండి. రోజూ ఇదే ఫాలో అయితే.. అలవాటుగా మారిపోతుంది.

తక్కువగా ఉన్నవి ముందు చేయించండి.. స్కూల్ నుంచి రాగానే వాళ్లకు స్నాక్స్ పెట్టండి. స్కూల్‌లో జరిగిన విషయాల గురించి వాళ్లతో మాట్లాడండి. చేయించాల్సిన హెూం వర్క్ ఏముందో చూడండి. తక్కువగా ఉన్న పనిని ముందుగా పూర్తి చేయాలని చెప్పండి. కాస్త సమయం ఎక్కువ తీసుకునే పనులను మెల్లగా చేయించండి. హెూం వర్క్ అంతా పూర్తి చేసిన తరవాత పిల్లలు ఆడుకోవటానికి సమయం ఉండదు అనే ఆలోచనలో ఉంటుంటారు. వాళ్లని ఇంట్లోనే ఉండాలనే రూల్స్ పెట్టకండి. ఆటలు ఆడుకునేందుకు బయటకు పంపించండి. ఆడితే.. శారీరకంగా, మానసికంగా రిలాక్స్ అవుతారు. మీరే చేసేయవద్దు.. పిల్లలు హెూం వర్క్ చేయకుంటే స్కూల్లో టీచర్లు తమ పిల్లల్ని కొడతారని కొంతమంది వాళ్ల తల్లులే చేసేస్తుంటారు. ఇలా ఎంతమాత్రం చేయకూడదు. దీంతో పిల్లలు హెూం వర్క్ చేసేందుకు ఆసక్తి చూపించరు. వాళ్లు మా అమ్మ చేసేస్తుందిలే అనే భావనలోకి వస్తారు. వాళ్లలో నేర్చుకునే శక్తి కూడా తగ్గుతుంది. వాళ్లకు సహాయం కావలిస్తే.. చేయాలి గానీ మీరే మొత్తం హెూంవర్క్ చేయవద్దు. బట్టి వద్దు.. పిల్లలు బట్టి పట్టి చదవకుండా జాగ్రత్త తీసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే. అందువల్ల హెూం వర్క్‌లో సైన్స్ ప్రాజెక్టులు చేయాల్సి వస్తే.. కాస్త ఎక్కువ శ్రద్ధ పెట్టి పిల్లలకు నేర్పించాలి. పిల్లలకు యాంత్రికంగా కాకుండా ఆ సబ్జెక్టు గురించి పూర్తి అవగాహన వచ్చే విధంగా వివరించి చెప్పండి.

# కిచెన్‌లోని పదార్థాలకి చీమలు, పురుగులు పట్టకుండా..

వంటగదిలో వస్తువులు, ఆహార పదార్థాలకి చీమలు పడుతుండడం కామన్. అలాంటి వాటికి కొన్ని టిప్స్ ఉన్నాయి. దీంతో సమస్య పరిష్కారమవుతుంది.

మన రోజువారీ జీవితంలో కొన్ని చిన్న చిన్న సమస్యలు చాలా ఇబ్బంది పడతాయి. అందులో వంట గదిలో ఫుడ్స్‌కి చీమలు, పురుగులు పడుతుంటాయి. అలాంటప్పుడు కొన్ని టిప్స్ ఫాలో అయితే సమస్య తగ్గుతుంది.

నవంబర్ 10 తో ముగియనున్న అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్ ఎ సేల్ ముగిసేలోపే షాపింగ్ చేసేయండి

బేకింగ్ సోడా.. బేకింగ్ సోడా కూడా కలపొచ్చు. అయితే, అవి కేవలం పప్పులు, బియ్యం వంటి గింజల్లోనే కలపాలి. ఆ తర్వాత వాటిని చక్కగా వాష్ చేయడం మరువొద్దు.

వెనిగర్.. వెనిగర్ కూడా కీటకాలని దూరం చేస్తుంది. అందుకోసం కాటన్ బాల్స్‌ని వెనిగర్‌లో ముంచి అక్కడక్కడ పెట్టండి. దీని వల్ల ఆ ఘాటు వాసనకి చీమలు, కీటకాలు రావు.

బిర్యానీ ఆకులు.. పప్పులు, బియ్యం, నట్స్, పల్సెస్ ఇలాంటి వాటికి చీమలు, పురుగులు పట్టకుండా అందులో బిర్యానీ ఆకులు వేయండి. వాటి ఘాటు వాసనకి చీమలు, పురుగులు పట్టవు. ఇక తేనె వంటి వాటికి కూడా చీమలు పడుతుంటాయి. అలాంటప్పుడు అందులో లవంగాలు వేయొచ్చు. దీని వల్ల దానికి చీమలు అంతగా పట్టవు. అదే విధంగా వాటి మూత చుట్టూ వాసెలిన్ రాయడం మంచిది. దీని వల్ల చీమలు పట్టవు.

బియ్యం, గోధుమ పిండి.. మన ఇళ్ళలో బియ్యం పిండి, గోధుమ పిండి కొనుక్కొచ్చి పెడతాం. వాటికి కూడా ఎక్కువగా పురుగులు పట్టే అవకాశం ఉంది. అలాంటి వాటికి కూడా పురుగు పట్టకుండా ఉండాలంటే మిరియాలు, దాల్చిన చెక్క అందులో వేయాలి.

దాల్చిన చెక్క.. పంచదార డబ్బాలో దాల్చిన చెక్క వేస్తే చీమలు, పురుగులు పట్టవు. దీనిని వాసన కారణంగా చీమలు పట్టవు. కాబట్టి, చక్కెర డబ్బాలో ఓ ముక్క దాల్చిన చెక్క వేసి పెట్టండి.

వీటితో పాటు.. ఎప్పటికప్పుడు సరుకుల్ని క్లీన్ చేస్తుండాలి. లేకపోతే పురుగులు, చీమలు పడుతుంటాయి. కాబట్టి, వీటిని ఎప్పటికప్పుడు క్లీన్ చేయడం మరువొద్దు.





# తిన్నా షుగర్ పెరగదు..!

దీపావళి కూడా రాబోతుంది. దీపావళి అంటేనే వెలుగుల పండుగ. అమావాస్య చీకట్లను చీల్చుతూ ఎటుచూసినా దీపాల సొబగులే.. అంబరాన్నంటే సంబరాలే. దీపావళి అంటే దీపాలే కాదు.. టేస్టీ.. టేస్టీ.. స్వీట్లు కూడా గుర్తొస్తాయి. పండుగ రోజు అందరూ స్వీట్స్ తింటూ ఎంజాయ్ చేస్తుంటే.. షుగర్ పేషెంట్స్ మాత్రం మిఠాయిలు, స్వీట్స్ తినకుండా నోరు కట్టేసుకుంటారు. చక్కెర పదార్థాలు తింటే.. బ్లడ్ షుగర్ లెవల్స్ పెరుగుతాయని భయపడుతుంటారు. మీరు డయాబెటిస్‌తో బాధపడుతుంటే.. రుచికరమైన స్వీట్స్ మీకోసమే. పండుగ రోజు స్వీట్స్ త్యాగం చేయనవసరం లేదు, అలాగే బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంటాయి. అవేంటో, ఎలా తయారు చేయాలో ఈ స్టోరీలో చూద్దాం.

స్కిమ్డ్ మిల్క్ – 5 కప్పులు, బియ్యం – 60 గ్రాములు (వేడి నీటిలో 30 నిమిషాలు నానబెట్టండి), యాలకులు – 6

పిస్తా పొడి – 2 టేబుల్ స్పూన్లు, రోజ్ ఎసెన్స్ – 1/4 స్పూన్, బాదం పప్పులు – 10, ఇలా తయారు చేయండి..

బియ్యాన్ని వడకట్టి బ్లెండర్లో వేయండి. దీనిలో కొంచెం పాలు వేసి బ్లెండ్ చేయండి. మిగిలిన పాలను మరిగించండి. ఆ తర్వాత దానిలో రుబ్బిన బియ్యం వేసి మరిగించండి. దీన్ని గరిటతో తిప్పుతూ ఉండాలి. అడుగు అంటకుండా చూసుకోవాలి. మంటను సిమ్‌లో పెట్టి.. 20 – 25 నిమిషాల పాటు మరిగించండి. పిండి దగ్గరపడిన తర్వాత.. మంట ఆర్పి యాలకులు వేయండి. దీనిలో పిస్తా పొడి, రోజ్ ఎసెన్స్ వేసి మళ్లీ కదపండి. దీన్ని ఫ్రిజ్‌లో పెట్టి, ఆ తర్వాత బాదం పప్పు వేసుకుని ఎంజాయ్ చేయండి.

రాగీ ఓట్స్ లడ్డు..

రాగి పిండి – కప్పున్నర, ఓట్స్ – కప్పు, ఖర్జూరాలు – 20, పాలు – 1/4 కప్పు, నెయ్యి – టేబుల్ స్పూన్, యాలకుల పొడి – 1 టీస్పూన్, తెల్ల నువ్వులు – 1/4 కప్పు, కొబ్బరి పొడి – 1/4 కప్పు, తేనె– 1 టేబుల్ స్పూన్, ?ఇలా తయారు చేయండి.. ఓట్స్‌ను డ్రై రోస్ట్ చేసి మిక్సీలో గ్రైండ్ చేసుకోండి. 15 ఖర్జూరాల్లో గింజలు తీసి బ్లెండర్‌లో వేయండి, దీనిలో పాలు పోసి పేస్ట్‌లా చేసుకోండి. మిగిలిన ఖర్జూరాలను చిన్న ముక్కలుగా కోసుకోవాలి. తెల్ల నువ్వులను డ్రై రోస్ట్ చేసుకోవాలి. ఒక పాన్‌లో నెయ్యి వేసి, ఓట్స్ పిండిని తక్కువ మంటపై కొన్ని నిమిషాలు వేయించాలి. మరో పాన్ తీసుకుని నెయ్యి వేసి రాగి పిండిని పచ్చివాసన పోయే వరకు తక్కువ మంట మీద వేయించాలి. ఓట్స్ పిండిని రాగుల పిండితో కలపండి. తర్వాత ఖర్జూరం పేస్ట్ వేసి బాగా కలపాలి. యాలకుల పొడి వేసి బాగా కలపాలి. కొన్ని నిమిషాలు తక్కువ మంటపై ఉంచండి. ఆ తర్వాత మంట ఆర్పి, ఈ మిశ్రమాన్ని చల్లార్చండి. ఆపై తరిగిన ఖర్జూరాలను యాడ్ చేయండి. ఈ పిండిలో తేనె వేసి మిక్స్ చేయండి. ఆ తర్వాత లడ్డూల్లా చేసుకోండి. వాటిపై నువ్వుల గింజలు, కొబ్బరి పొడి కోట్ చేయండి.

గుమ్మడికాయ ఓట్స్ కేక్.. గుమ్మడి గింజలు – 1 కప్పు, గోధుమ పిండి – 1/2 కప్పు, సేమియా – 2 టేబుల్ స్పూన్లు, వేయించిన ఓట్స్ – 2 టేబుల్ స్పూన్లు, స్కిమ్డ్ మిల్క్ – 1 టేబుల్ స్పూన్, జాజికాయ పొడి –1/4 స్పూన్, ఉప్పు – చిటికెడు, బేకింగ్ పౌడర్ – 1/2 స్పూన్, సోడా బై-కార్బ్ – 2 చిటికెలు, వెన్న – 4 టీ స్పూన్లు, మైక్రోవేవ్ ప్రూఫ్ బౌల్‌లో గుమ్మడికాయ గింజలు, 2 టీస్పూన్ల నెయ్యి వేసి.. మైక్రోవేవ్‌లో 3 నిమిషాలు పాప్ చేయండి. దాన్ని బయటకు తీసి, దానిలో గోధుమ పిండి, సెమోలినా, ఓట్స్, స్కిమ్డ్ మిల్క్, జాజికాయ, ఉప్పు, సోడా, బేకింగ్ పౌడర్ వేసి బాగా కలపాలి. 10 నిమిషాలు మైక్రోవేవ్‌ను ప్రీహీట్ చేయండి. మైక్రోవేవ్ ప్రూఫ్ బౌల్‌లో కొద్దిగా నెయ్యి రాసి ఆ మిశ్రమాన్ని అందులో పోయాలి. పైనాపిల్ సోర్బెట్.. ఫ్రీజ్ చేసిన పైనాపిల్ – 1, ఫ్రీజ్ చేసిన మామిడి ముక్కలు – 1 కప్పు, నిమ్మరసం – 1 టేబుల్ స్పూన్, నీళ్లు – 1 కప్పు, ఇలా తయారు చేసుకోండి.. పైనాపిల్, మామిడి ముక్కలు, నిమ్మరసం వేసి బ్రెండర్‌లో వేయండి. దీన్ని క్రీమ్‌లా వచ్చే వరక్ బ్లెండ్ చేయండి, అవసరం అయితే కొన్ని నీళ్లు వేసి బ్లెండ్ చేయండి. దీన్ని కూల్‌కూల్‌గా ఎంజాయ్ చేయండి.

# స్కిన్ మెరుస్తుంది..











ముఖం మెరవాలని అందరికీ ఉంటుంది. అందుకోసం కెమికల్ ప్రోడక్ట్స్ కాకుండా నేచురల్ ప్రోడక్ట్స్‌ని వాడాలి. అలాంటి ప్రోడక్ట్స్ గురించి తెలుసుకోండి. శరీరంలో అతి పెద్ద అవయవం చర్మం. చర్మం ఆరోగ్యం ఉంటే మెరుస్తూ కనిపిస్తుంది. మీ స్కిన్ ఎప్పుడూ మెరుస్తూ అందంగా కనిపించాలంటే సరైన స్కిన్ కేర్ ముఖ్యం. దీనికి ఇంట్లో తయారు చేసే ప్యాక్ కూడా సరిపోతుంది. అలాంటి ఓ ప్యాక్ గురించి తెలుసుకుందాం. దీనికి కావాల్సిన పదార్థాలు, వాటితో బెనిఫిట్స్ గురించి తెలుసుకోండి.

పసుపులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇది చర్మాన్ని కాంతివంతంగా ఉంచుతుంది. పసుపుని ఫేస్‌ప్యాక్ ప్రోడక్ట్స్‌లో కలిపి సహజమైన గ్లో వస్తుంది. ఇది మొటిమలు, సోరియాస్, గాయాలను కూడా నయం చేస్తుంది. ఏం చేయాలంటే.. శనగపిండి, పసుపు పొడిని బాగా మిక్స్ చేసి అందులో పెరుగు వేసి పేస్ట్‌లా చేసి ముఖం, మెడకి అప్లై చేయాలి. 5 నిమిషాల తర్వాత ముఖాన్ని సున్నితంగా మసాజ్ చేయండి. దీంతో మృతకణాలు తొలగిపోతాయి. తర్వాత గోరువెచ్చని నీటితో క్లీన్ చేయాలి. చల్లని నీటితో ముఖం కడగాలి. మగవారు అయితే పసుపు వాడకపోయినా పర్లేదు. పెరుగు ఓ అద్భుత ప్రోబయోటిక్ ఫుడ్. ఇది చర్మాన్ని కూడా అందంగా చేస్తుంది. దీన్ని వారానికి రెండు, మూడుసార్లు ఫేస్ ప్యాక్ వేయాలి. దీని వల్ల చర్మం మృదువుగా చేస్తుంది.ఇది సహజ మాయిశ్చరైజర్‌గా పనిచేసి మొటిమలని తొలగిస్తుంది. చర్మ చికాకుని తగ్గించి యవ్వనంగా కనిపించేలా చేస్తుంది. 5 టీ స్పూన్ల పెరుగు తీసుకుని అందులో నిమ్మ, నారింజ రసం వేసి మిక్స్ చేయాలి. 20 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో ముఖాన్ని క్లీన్ చేయాలి. ఇది చర్మ రంధ్రాలను బిగుతుగా ఉంచుతుంది.

దోసకాయ.. దోసకాయలో విటమిన్ సి, కె, మాంగనీస్, బీటా కెరోటిన్ వంటి ముఖ్య పోషకాలు ఉన్నాయి. అందుకే, ఫేషియల్ చేసినప్పుడు కళ్ళపై దోసకాయ ముక్కలు పెడతారు. దీని వల్ల కళ్ళు చల్లగా మారతాయి. చర్మాన్ని తాజాగా కనిపించేలా చేస్తుంది. యవ్వనంగా ఉంచుతుంది. ఇది చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది. ఇది సన్ బర్న్, చర్మం ఎర్రగా మారడం, దద్దుర్లు, కంటి శుక్లం, కండ్ల కలక వంటి సమస్యల్ని దూరం చేస్తుంది. ఏం చేయాలంటే.. దోసకాయని ముక్కలు చేసి పేస్ట్ చేయాలి. దీన్ని ముఖానికి అప్లై చేసి 15 నిమిషాల తర్వాత చల్లని నీటితో కడగాలి. చర్మం పొడిబారిన తర్వాత మాయిశ్చరైజర్‌ని రాయాలి.

కొబ్బరినూనె.. కొబ్బరినూనెలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్, హీలింగ్ గుణాలు ఉన్నాయి. అయితే, అలర్జీ వంటి సమస్యలు ఉన్నవారు దీనిని వాడకూడదు. దీనిని ఎలా వాడాలంటే.. ముఖానికి మేకప్ ఉంటే ముందుగా క్లీన్ చేయండి.ఆ తర్వాత కొబ్బరినూనె రాయండి. ఇది మంచి మాయిశ్చరైజర్‌లా పనిచేస్తుంది. దీంతో ముఖాన్ని మసాజ్ చేయండి. క్లెన్సర్‌తో క్లీన్ చేసే ముందు ఇలా చేయండి.

అలోవేరా.. అలోవేరా చర్మాన్ని మృదువుగా, ఆరోగ్యంగా చేస్తుంది. అలోవెరా చర్మంలో కొత్త కణాలను పెంచుతుంది. రంధ్రాలు మూసుకుపోకుండా చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది. దీనిని రోజూ వాడడం వల్ల చర్మం ఆరోగ్యంగా మెరుస్తుంది. అందుకోసం కలబంద జెల్‌ని తీసుకుని పాలతో కలిపి ముఖం, మెడకి అప్లై చేసి 30 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో క్లీన్ చేయొచ్చు.

బెనిఫిట్స్.. ఫేస్‌ప్యాక్ వేసుకుంటే చర్మం హైడ్రేట్ అయి చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేస్తాయి. పదార్థాలు చర్మంలోకి చొచ్చుకుపోవడాన్ని సులభతరం చేస్తాయి. ఫేస్‌ప్యాక్‌ని చర్మ రకాన్ని బట్టి వారానికి ఒకటి నుండి మూడుసార్లు వాడాలి. దీంతో పాటు క్లెన్సింగ్, టోనింగ్, మాయిశ్చరైజర్ వాడడం చర్మానికి అవసరం. ఇది చర్మ కణాలను హైడ్రేట్ చేస్తుంది. చర్మం %జూ౧% స్థాయిని రీబ్యాలెన్స్ చేస్తుంది. దీంతో చర్మం మృదువుగా మారుతుంది

# రాజమౌళి ఇవ్వబోయే సర్ప్రైజు ఇవ్వనున్నడా?



ఇంకొన్ని గంటల్లో ఇండియాస్ బిగ్గెస్ట్, మోస్ట్ అవైటెడ్ మూవీకి సంబధించిన తొలి ప్రమోషనల్ ఈవెంట్ జరగబోతోంది. రాజమౌళి దర్శకత్వంలో సూపర్ స్టార్ మహేష్ బాబు నటిస్తున్న సినిమా టైటిల్, ఫస్ట్ లుక్‌ను రామోజీ ఫిలిం సిటీలో లాంచ్ చేయబోతున్నారు. ఐతే ఇందులో టైటిల్, ఫస్ట్ లుక్, గ్లింప్స్ లాంచ్ చేస్తారు అన్నది మీడియా అంచనా మాత్రమే. ఈ ఈవెంట్లో పంచుకోబోయే విశేషాలు ఏంటి అన్నది స్పష్టంగా టీం నుంచి ఏ సమాచారం లేదు. గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్ అంటున్నారు తప్ప.. ఇందులో ఏం లాంచ్ చేయబోతున్నారు.. ఈ ఎవెంట్‌కు సంబంధించిన పూర్తి విశేషాలు ఏంటి అన్నది చెప్పడం లేదు. నేరుగా ఈవెంట్లోనే ప్రేక్షకులకు పెద్ద సర్ప్రైజ్ ఇవ్వబోతున్నారనే చర్చ జరుగుతోంది. మామూలుగా తన కొత్త సినిమా మొదలయ్యేటపుడు ప్రెస్ మీట్ పెట్టి విశేషాలను పంచుకోవడం రాజమౌళికి అలవాటు. కానీ మహేష్ సినిమా విషయంలో మాత్రం అలా చేయలేదు. సైలెంటుగా షూట్ మొదలుపెట్టేశాడు. కొన్ని నెలల పాటు దేశ విదేశాల్లో చిత్రీకరణ జరిపారు. ఏ వేదిక మీదా సినిమా గురించి విశేషాలు పంచుకోలేదు. ఇప్పుడు ఈ భారీ ఈవెంట్ ద్వారా స్పెషల్ కంటెంట్ రిలీజ్ చేయడానికి రెడీ అయ్యారు. ఈ ఈవెంట్‌కు వారం ముందు మొదలుపెట్టి విలన్ పృథ్వీరాజ్ సుకుమారన్, హీరోయిన్ ప్రియాంక చోప్రాల ఫస్ట్ లుక్స్, ఒక పాట రిలీజ్ చేశారు. ఇవి అభిమానులకు పెద్ద సర్ప్రైజులే. ఐతే నేరుగా సోషల్ మీడియాలో ఇంత కంటెంట్ ఇచ్చినపుడు.. జస్ట్ టైటిల్, ఫస్ట్ గ్లింప్స్ లాంచ్ చేయడానికి ఇంత పెద్ద ఈవెంట్ చేస్తారా అన్నది డౌట్. ఈ ఈవెంట్ స్కేల్‌ను బట్టి చూస్తే వీటికి మించి స్పెషల్ కంటెంట్ ఏదో ఉంటుందనే అనుకుంటున్నారు. బహుశా పెద్ద టీజర్ లాంటిదే రిలీజ్ చేయొచ్చు. అలాగే సినిమా కోసం తాము చేసిన కసరత్తు గురించి.. సినిమా కాన్సెప్ట్ గురించి ఏమైనా కంటెంట్ రిలీజ్ చేయొచ్చు.



# మాస్ ఈజ్ బ్యాక్..

మరికొన్ని రోజుల్లో బాలకృష్ణ %-% బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న "అఖండ 2" నుంచి మొదటి ఆడియో సింగిల్ రిలీజ్ కానుంది. ఇప్పటికే ఈ సినిమాపై ఫ్యాన్స్‌లో ఎక్సైట్మెంట్ ఎక్కడికో వెళ్లిపోయింది. అయితే ఇప్పటిదాకా యూనిట్ నుంచి పెద్దగా ప్రమోషనల్ కంటెంట్ రాలేదు. ఇప్పుడు ఆ నిశ్శబ్దాన్ని చెరిపేసే సాంగ్ వస్తోందట. మ్యూజిక్ డైరెక్టర్ తమన్ ఈ సాంగ్ గురించి తెగ ఊరిస్తున్నాడు. "శంకర్ మహదేవన్, కైలాష్ ఖేర్ కలిసి పాడిన ఈ పాటను వింటే నిద్రపట్టదట, ఆ ఎనర్జీ మనలో ప్రవహిస్తుందట. ఇది సాధారణ గీతం కాదు %-% ఇది శివుడి తాండవం!" అంటూ సోషల్ మీడియాలో ఫైర్ లెవెల్ హైప్ క్రియేట్ చేస్తున్నాడు. తమన్ నుంచి ఇలా వస్తే ఫ్యాన్స్ అంచనాలు ఆకాశాన్నంటడం సహజమే. ఇకపోతే, రిలీజ్ డేట్‌కు కేవలం మూడువారాలు (23 రోజులు) మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈ తక్కువ టైమ్‌లోనే అఖండ 2 టీమ్ అన్నీ ఫినిష్ చేసి ప్రమోషన్స్‌ను రాకెట్ స్పీడ్‌లో పూర్తి చేయాల్సి ఉంది. ఎందుకంటే ఇది ప్యాన్ ఇండియా రిలీజ్. కేవలం తెలుగు కాకుండా హిందీ, తమిళం, కన్నడ, మలయాళం మార్కెట్లలో కూడా భారీగా బజ్ క్రియేట్ చేయాల్సిన అవసరం ఉంది.



సోషల్ మీడియాలో సినిమా గ్యాప్‌ను "చికిరి చికిరి" సాంగ్ తీర్చేసింది. ఆ పాటకు చరణ్ డాన్స్, ఏఆర్ రెహమాన్ వైబ్స్ కలిసిపోవడంతో నార్త్ నుంచి సౌత్ దాకా వైరల్ అయిపోయింది. ఇప్పుడు ఆ స్థాయిని అఖండ 2 తాండవం సాంగ్ అందుకోవాలి. తమన్ మాటల ప్రకారం పాట ఎక్స్‌ట్రా ఆర్డినరీగా ఉంటే, ఈ సినిమా ప్రమోషన్‌కు అదే స్టార్ట్‌పాయింట్ అవుతుంది. ఇక యూనిట్ లోపల టాక్ ప్రకారం %-% "సినిమా అవుట్‌పుట్ అద్భుతంగా వచ్చింది" అంటున్నారు. కానీ ఆ ఎమోషన్ పబ్లిక్ కి రీచ్ కావాలంటే, సరైన ఆల్బమ్, టీజర్, ట్రైలర్ చాలా కీలకం. అందుకే రాబోయే మూడు వారాల్లో బోయపాటి, బాలయ్య, తమన్ త్రయం అగ్నిదేవుడి వేగంతో పరిగెత్తబోతున్నారని టాక్. అదే సమయంలో బాలయ్య ఫ్యాన్స్ కూడా సోషల్ మీడియాలో గట్టిగా ఫుల్ స్వింగ్‌లో ఉన్నారు. "మాస్ ఈజ్ బ్యాక్" అంటూ పోస్టులు షేర్ చేస్తున్నారు. 14 రీల్స్ ఎంటర్‌టైన్‌మెంట్ టీమ్ కూడా రిలీజ్ ముందురోజు ప్రీమియర్స్ ప్లాన్ చేస్తోందట. "ఓజీ" తరహాలో స్పెషల్ షోలు వేస్తే హైప్ ఇంకా రెట్టింపు అవుతుందని బోయపాటి టీమ్ భావిస్తోంది. కేజీఎఫ్, పుష్ప, బాహుబలి, కాంతార తరహాలో సీక్వెల్ మొదటి పార్ట్‌ను మించిపోయేలా హిట్టవ్వాలని ఫ్యాన్స్ ఆశలు పెట్టుకున్నారు. "అఖండ 2" అదే స్థాయిలో తాండవం చేస్తే, అది బాలయ్య కెరీర్‌లో కొత్త యుగం అవుతుంది!

# ఐబొమ్మ నిర్వాహకుడు అరెస్ట్..

టాలీవుడ్ నిర్మాతలకి కొన్నాళ్లుగా చుక్కలు చూపిస్తున్న వెబ్‌సైట్ ఐబొమ్మ. ముఖ్యంగా ఓటీటీ, పైరసీ కంటెంట్‌ని విచ్చలవిడిగా ఆన్‌లైన్‌లో తమ వెబ్‌సైట్‌లో పెట్టేస్తుంది ఐబొమ్మ. ఎన్నిసార్లు నిర్మాతలు దీనిపై ఫిర్యాదు చేసినా ఇప్పటివరకూ ఐబొమ్మ కీలక నిర్వాహకుల్ని మాత్రం పోలీసులు పట్టుకోలేకపోయారు. అయితే తాజాగా ఈ కేసులో బిగ్గెస్ట్ బ్రేక్ వచ్చింది. ఐబొమ్మ కీలక నిర్వాహకులు ఇమ్మడి రవిని తాజాగా పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. దమ్ముంటే పట్టుకోరా షెకావత్.. పట్టుకుంటే వదిలేస్తా సిండికేట్".. అనే డైలాగ్ పుష్ప 2లో ఎంత ఫేమస్ అయిందో తెలిసిందే. అయితే ఇదే రేంజ్‌లో తెలంగాణ పోలీసులకి గతంలో ఐబొమ్మ వార్నింగ్ ఇచ్చింది. మమ్మల్ని పట్టుకోవాలని చూస్తే మా దగ్గరున్న ఎంతోమంది సమాచారాన్ని లీక్ చేస్తామంటూ పోలీసులకే ఓపెన్ వార్నింగ్ ఇచ్చారు ఐబొమ్మ నిర్వాహకులు. అయితే ఈ వార్నింగ్‌ని అంతే సీరియస్‌గా తీసుకున్న తెలంగాణ పోలీసులు అప్పటి నుంచి ఐబొమ్మ నిర్వాహకుల్ని పట్టుకోవడానికి చాలా ప్రయత్నాలు చేస్తున్నారు. మొత్తానికి ఈ కేసు తాజాగా కీలక మలుపు తిరిగింది. ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని పోలీసులు తాజాగా అరెస్ట్ చేశారు. కూకట్‌పల్లిలో అతడ్ని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. కరేబియన్ దీవుల్లో ఉంటూ ఐబొమ్మ వెబ్‌సైట్‌ని నిర్వహిస్తున్న రవి.. నిన్న ఫ్రాన్స్ నుంచి హైదరాబాద్ వచ్చాడు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు పక్కా స్కెచ్‌తో రవిని అరెస్ట్ చేశారు. ఐబొమ్మ వెబ్‌సైట్ ద్వారా ఓటీటీ, పైరసీ కంటెంట్‌ని రవి ఆన్‌లైన్‌లో పెడుతున్నాడు. రవి తన భార్యతో విడిపోయి ఒంటరిగా ఉంటున్నట్లు సమాచారం. ఇక రవి అకౌంట్‌లో ఉన్న రూ.3 కోట్లను పోలీసులు ఫ్రీజ్ చేశారట. తెలుగు సినీ నిర్మాతల ఫిర్యాదుతోనే ఈ అరెస్ట్ జరిగింది. దమ్ముంటే పట్టుకోవాలంటూ గతంలో పోలీసులకి కూడా రవి సవాల్ చేశాడు. ప్రస్తుతం సర్వర్లలో ఉన్న పైరసి కంటెంట్‌ని పోలీసులు చెక్ చేస్తున్నారు. గతంలో తమ వెబ్‌సైట్ ద్వారా పోలీసులకి ఐబొమ్మ నిర్వాహకులు వార్నింగ్ ఇచ్చారు. "సినీ ఇండస్ట్రీలో కొంతమంది మాపై పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారు.

# ప్రేమ్ రక్షిత్ దర్శకత్వంలో నటించనున్న ప్రభాస్

ప్యాన్ ఇండియా హీరోలు ఒక సమయంలో ఒక సినిమా చేయడానికే కిందా మీద పడుతూ రెండు మూడేళ్లు తీసుకుంటున్న ట్రెండ్ లో పానీపూరిలు తిన్నంత ఈజీగా ప్రభాస్ దర్శకులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం అంతు చిక్కడం లేదు. తాజాగా డాన్స్ మాస్టర్ ప్రేమ్ రక్షిత్ కథకు ఇంప్రెస్ అయిన డార్లింగ్ ఓకే చెప్పేశాడట. ఆర్ఆర్ఆర్ నాటు నాటుకి కొరియోగ్రఫీ సమకూర్చడం ద్వారా ఆస్కార్ స్టేజి ఎక్కిన ఈ నృత్య దర్శకుడికి ఇది పెద్ద ప్రమోషన్. ఎందుకంటే టయర్ 2 హీరో దొరికితే అదే గొప్పనే పరిస్థితిలో ఏకంగా ప్రభాస్ తో మూవీ అంటే చేతిలో రెండు వేల కోట్ల ప్రాజెక్టు ఉన్నట్టే. ఇంతకన్నా ఏం కావాలి. దీని గురించిన అధికారిక ప్రకటన రాలేదు కానీ దాదాపు కన్ఫర్మ్ అన్నది విశ్వసనీయ వర్గాల సమాచారం. నిర్మాణ సంస్థ తదితర వివరాలు తెలియాల్సి ఉంది. ఇతర సోర్స్ నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఇదో యానిమేషన్ మూవీ అని, ప్రభాస్ లైవ్ గా నటించకపోవచ్చని, కేవలం తన పాత్రకు డబ్బింగ్ మాత్రమే చెబుతారని అంటున్నారు. ఇదింకా నిర్ధారణ కావాల్సి ఉంది. డాన్స్ మాస్టర్లు డైరెక్టర్లు కావడం కొత్త కాదు. లారెన్స్ రాఘవేంద్ర, ప్రభుదేవా బ్లాక్ బస్టర్లు సాధించారు. అమ్మ రాజశేఖర్ ఖాతాలోనూ సూపర్ హిట్ ఉంది. ప్రేమ్ రక్షిత్ కి వీళ్ళ నుంచి స్ఫూర్తి తీసుకుని ఉండొచ్చు. జనవరిలో రాజా సాబ్ విడుదల కాగానే ప్రభాస్ స్పిరిట్ లో బిజీ అయిపోతాడు. ఆ తర్వాత ఫౌజీ వేసవి లేదా దసరా పండక్కు ఉంటుంది. అటుపై కల్కి 2, సలార్ 2 శౌర్యంగపర్వం లైన్ లో ఉన్నాయి. ఇవి కాకుండా ప్రశాంత్ వర్మతో చేయాల్సిన సినిమా ఇంకా ఫైనల్ కావాలి. టాలీవుడ్ టాప్ స్టార్లలో ఎవరూ ఇన్నేసి సినిమాలతో బిజీగా లేరన్నది వాస్తవం. ఈ కాంబోకి పునాది రాజా సాబ్ షూటింగ్ లో పడిందట. గ్యాప్ లో ప్రేమ్ రక్షిత్ ఇచ్చిన నెరేషన్ ప్రభాస్ కి విపరీతంగా నచ్చేయడంతో ఎస్ చెప్పాడట. అభిమానులు మాత్రం టెన్షన్ పడుతున్నారు. ఈ టైంలో కొత్త దర్శకుడితో అంటే రిస్క్ అని వాళ్ళ ఫీలింగ్. హీరోనా కాదానేది తేలాల్సి ఉంది.



# రాజమౌళి నుంచి చాలా నేర్చుకుంటున్నా

సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29 గురించిన ప్రతి అప్‌డేట్ వెబ్‌లో హాట్ టాపిక్‌గా మారిపోతోంది. ఈ చిత్రం కేవలం టాలీవుడ్‌కే కాదు, ఇండియన్ సినిమా చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలుస్తుందనే అంచనాలు మొదటి రోజు నుంచే ఏర్పడ్డాయి. తాజా సమాచారం ప్రకారం, నవంబర్ 15వ తేదీ సాయంత్రం 7 గంటలకు హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీ నుంచి ఈ చిత్రానికి సంబంధించిన గ్రాండ్ టీజర్ లాంచ్ ఈవెంట్‌ను అతి ఘనంగా నిర్వహించనున్నారు మేకర్స్. ఈ వేడుకకు దేశం నలుమూలల నుండి అభిమానులు హాజరుకానుండగా, సుమారు 50,000 మందికి పైగా ప్రేక్షకులు ప్రత్యక్షంగా పాల్గొననున్నారని అంచనా. ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృత స్థాయిలో అందరికీ చేరవేయడం కోసం ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫార్మ్‌లు జియో సినిమా మరియు హాట్‌స్టార్‌లు ఈ ప్రత్యక్ష ప్రసార హక్కులను సొంతం చేసుకున్నాయి. రామోజీ ఫిల్మ్ సిటీ మొత్తం ఈవెంట్ కోసం ప్రత్యేకంగా అలంకరించబడుతున్నదని, దేశంలోనే అతి పెద్ద ప్రీ-టీజర్ లాంచ్ ఈవెంట్‌గా నిలవబోతోందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. తాజాగా ప్రియాంక చోప్రా తన అభిమానులతో "ఆస్క్ మీ ఎనీథింగ్" సెషన్‌లో పాల్గొని, కొన్ని ఆసక్తికర విషయాలను పంచుకుంది. ముఖ్యంగా దర్శకుడు రాజమౌళి గారితో పనిచేయడం తన కెరీర్‌లో ఒక గొప్ప అనుభవమని చెప్పిన ఆమె, ఆయన సహకారంతో తాను తెలుగు భాషను చాలా క్లియర్‌గా మాట్లాడగలుగుతున్నానని ఆనందం వ్యక్తం చేసింది. తెలుగు తన మాతృభాష కాకపోయినా, తన డైలాగ్స్ తానే చెప్పుకోవడానికి ప్రయత్నిస్తున్నానని, రాజమౌళి గారి పర్యవేక్షణలో తాను చాలా నేర్చుకుంటున్నానని ప్రియాంక తెలిపారు. ఆమె మాటల్లో, "రాజమౌళి సర్ ఒక విజనరీ. ఆయన సెట్‌లో ఉన్నప్పుడు ప్రతి ఒక్కరు ఆయన చెప్పిన మాటకు ప్రాధాన్యత ఇస్తారు. ఆయన అనుమతి లేకుండా ఎవరూ సినిమాలోని ఒక్క సీన్ గురించి బయటకు చెప్పరు.

# 'గ్లోబ్ ట్రోటర్' ఈవెంట్ కోసం 6817 కి.మీ ప్రయాణం



రాజమౌళి మహేశ్‌బాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న SSMB29 మూవీ గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్‌పై ప్రపంచవ్యాప్తంగా హైప్ నెలకొంది. ఈవెంట్ కోసం ఆస్ట్రేలియాలోని పెర్త్‌కు చెందిన అభిమాని సునీల్ ఆవుల ఏకంగా 6817 కిలోమీటర్లు దాటి హైదరాబాద్ చేరుకోవడం సంచలనం సృష్టించింది. 12 గంటల విమాన ప్రయాణం చేసి రామోజీ ఫిల్మ్ సిటీలోని ఈవెంట్‌కు చేరుకున్న అతన్ని నెటిజన్లు అభినందిస్తున్నారు. కార్తికేయ కూడా "ఒక్క తెలుగోడు మాత్రమే ఫీల్ అయ్యే ఎమోషన్" అంటూ స్పందించాడు. టాలీవుడ్ మాత్రమే కాదు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆడియెన్స్ దృష్టి ఇప్పుడు ఒక్క చోటే ఉంది. అదే గ్లోబ్ ట్రోటర్ ఈవెంట్. రాజమౌళి మహేశ్‌బాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న SSMB29 (వర్కింగ్ టైటిల్) సినిమా కారణంగా ఈవెంట్‌పై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. బాహుబలి, ఆర్ఆర్ఆర్‌తో గ్లోబల్ మార్కెట్‌లో దుమ్ముదులిపిన రాజమౌళి ఈసారి మహేశ్‌తో కలిసి హాలీవుడ్ రేంజ్‌లో సినిమా చేస్తున్నాడన్న టాక్ నెట్టింట మార్మోగుతోంది. ఈరోజు రామోజీ ఫిల్మ్ సిటీలో సాయంత్రం జరగనున్న ఈవెంట్‌లో టైటిల్, స్పెషల్ విజువల్స్, మహేశ్ లుక్ రిలీజ్ కానుండటంతో అభిమానుల్లో భారీ ఎక్సైట్మెంట్ కనిపిస్తోంది. ఈ ఈవెంట్ కోసం అభిమానులు ఎంతగా ఎదురుచూస్తున్నారో చెప్పడానికి ఒక ఉదాహరణ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# బలవంతంగా సీన్స్ చేయించారు



టాలీవుడ్ నటి చాందిని చౌదరి కెరీర్ ప్రారంభంలో ఒక సినిమా యూనిట్ తనపై ఇంటిమేట్ సీన్ చేయాలని బలవంతం చేసిన అనుభవాన్ని బయట పెట్టింది. కథ చెప్పేటప్పుడు కిస్ సీన్ చెప్పలేదని, షూటింగ్‌కు వెళ్లాక ఒక్కసారిగా ఒత్తిడి తెచ్చారని ఆమె తెలిపింది. 'అర్జున్ రెడ్డి' హిట్ కావడంతో అలాంటి సీన్ పెడితే సినిమాకు హైప్ వస్తుందని టీమ్ చెప్పిందట. చేయకపోతే అన్‌ప్రొఫెషనల్‌గా భావిస్తారనే భయం కూడా పెట్టారట. అదృష్టంగా హీరో ఆ సీన్ చేయనని ముందే చెప్పడంతో తనకు రిలీఫ్ దొరికిందని చెప్పింది. నటి కన్సెంట్‌కి ప్రాధాన్యత ఇవ్వాలని నెటిజన్లు ఆమెకు మద్దతు ఇస్తున్నారు. షార్ట్ ఫిల్మ్స్ ద్వారా ఫేమ్ తెచ్చుకుని సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది అచ్చ తెలుగు అమ్మాయి చాందినీ చౌదరి . 2013లో వచ్చిన 'మధురం' షార్ట్ ఫిల్మ్‌లో ఆమె నటన చూసిన ముళ్లపూడి వరా, కె.రాఘవేంద్రరావు 'కుందనపు బొమ్మ' అనే మూవీలో అవకావమిచ్చారు. కొన్ని కారణాల వల్ల ఆ సినిమా ఆలస్యమై 2015 జనవరిలో ప్రారంభమైంది. దీంతో అదే ఏడాది 'కేటుగాడు' చిత్రంతో టాలీవుడ్‌కి హీరోయిన్‌గా పరిచయమైంది. అంతకుముందు ఆమె లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్, ప్రేమ ఇష్క్ కాదల్ సినిమాల్లో చిన్న పాత్రలు పోషించింది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,